



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

ఆదివారం | 18 మే 2025


## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

### పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి

### స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్రలో మంత్రి స్వామి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మన చుట్టూ పరిసరాలు మనమే శుభ్రపరచుకోవాలని పరిసరాలు పరిశుభ్రత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర సాంఘిక శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. శనివారం జరుగుమల్లిలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక శాఖ మంత్రి డాక్టర్ డోలసి బాల వీరాంజనేయ స్వామి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని మరోసారి గుర్తు చేశారు. తొలుత జరుగుమల్లిలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు చలివేంద్రం మంత్రి చేతులమీదుగా ప్రారంభించారు. గ్రామంలో సైడ్ కాలువలు శానిటేషన్లో సిబ్బంది ఎప్పటికప్పుడే పరచాలని ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి పర్యావరణ పరిరక్షణకు కాపాడుకోవాలని, చెట్లు అడవులను సంరక్షించాలని, ప్రస్తుతం వేసవి దృష్ట్యా ప్రజలు చల్లని నీరు మజ్జిగ ఎక్కువగా తాగాలని తెలిపారు. పొలాలలో నీటి తొట్లు ఏర్పాటు చేసి ప్రభుత్వం పశువులకు నీరు అందిస్తుందని మరోసారి మంత్రి గుర్తు చేశారు. ప్రజలు స్వచ్ఛందంగా చలివేంద్రాలు ఏర్పాటు చేసుకుని ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని మంత్రి పేర్కొన్నారు. వీరి వెంట మండల టిడిపి కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు, గ్రామ టిడిపి నాయకులు సుబ్బారెడ్డి, శివారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.






### భారత సేనకు అండగా

# యావత్ భారతావని

### వేమూరులో దేశ సైన్యానికి మద్దతుగా తిరంగా యాత్రలో మంత్రి పార్థసారధి, కలెక్టర్ జె.వెంకటమురళి

వేమూరు (భట్టిప్రోలు), మేజర్‌న్యూస్: పాకిస్తాన్ ఉగ్రవాద ప్రేరేపిత చర్యలను యావత్ భారత ప్రజానీకం తీవ్రంగా ఖండిస్తుందని, తీవ్రవాద చర్యలను తిప్పికొట్టడంలో భారత సైన్యానికి మద్దతు గా నిలుస్తుందని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖా మంత్రి కొలుసు పార్థసారథి తెలియజే శారు. శనివారం నియోజకవర్గ కేంద్రమైన వేమూరులో భారత సైన్యానికి మద్దతుగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి మనవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మీడియాతో



మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న భారతదేశం పట్ల పాకిస్తాన్ తన అక్కసు వెలగక్కుతూ తీవ్రవాద చర్యలకు పాల్పడుతుందన్నారు. ఈ చర్యలను తిప్పి కొట్టడంలో భారత సైన్యం ధీటైన సమాధానం చెప్పిందని అదే రీతిలో ప్రపంచ దేశాలు భారత్‌కు మద్దతుగా నిలిచాయన్నారు. ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు మాట్లాడుతూ పాకిస్తాన్ తీవ్రవాద చర్యలను ఉపేక్షించే ప్రసక్తే లేదని భారత్ ఈనాడు యుద్ధం కోరుకోవడం లేదని తీవ్రవాద చర్యలను ఉపేక్షించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఇటువంటి తరుణంలో భారత సైన్యానికి

మిగతా 3లో

## నేడు తిరుమల తిరుపతికి కూరగాయలు

మార్టూరు, మేజర్‌న్యూస్: తిరుమల తిరుపతి దేవస్థానంలో నిత్యం జరిగే ఉచిత అన్నదానం కోసం సుమారు 80 వేల మందికి సరిపడ కూరగాయలు ఆదివారం ఉదయం 8:30 గంటలకు, మార్టూరు గ్రామంలోనే బొడ్రాయి సెంటర్ నుంచి 4వ కూరగాయల వాహనం బయలు దేరుతున్నట్లు శ్రీ వెంకటేశ్వర స్వామీ భక్తి సమాజం కమిటీ సభ్యులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బొడ్రాయి సెంటర్ వద్ద పూజలు నిర్వహించి ఊరేగింపుగా పెద్దఖానా వద్దకు చేరుకొని అక్కడి నుండి తిరుపతికి బయలుదేరుతుందని తెలియజేశారు.








# ఎండలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన జీవితం

### అల్లూరులో 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర'లో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

### చలివేంద్రం ప్రారంభం, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం సందర్శన

కొత్తపట్నం, ఒంగోలు, మేజర్‌న్యూస్: వేసవి కాలంలో వడ దెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించేలా బీట్ ద హీట్ అనే అంశంతో ఈ రోజు స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. శనివారం ఉదయం కొత్తపట్నం మండలంలోని అల్లూరు గ్రామంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా



పాల్గొన్నారు. తొలుత అల్లూరులో ఏర్పాటు చేసిన చలివేంద్రంను జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించి వర్మీ కంపోస్ట్ తొట్టెలను, కేంద్రం పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి రోజు డోర్ టు డోర్ చెత్త సేకరణ కార్యక్రమం ఏ విధంగా జరుగుచున్నది, ఎంతమంది సిబ్బంది వున్నారు సేకరించిన చెత్తను ఏ విధంగా తడి చెత్త, పొడి చెత్తగా వేరుచేస్తున్నారు. ఈ సందర్భంగా క్లాప్ మిత్రలతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నెలకు ఎంత జీతం ఇస్తున్నారు. హెల్త్ కార్డ్స్, ఇన్సూరెన్స్ ఉందా లేదా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో చెత్త సేకరణ, పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో

మిగతా 3లో

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## సిసిఆర్‌సి కార్డు లేకపోతే తీవ్రంగా నష్టపోతారు

నగరం, మేజర్ న్యూస్ : కౌలు రైతులకు సీసీఆర్‌సీ కార్డులు లేకపోతే తీవ్రంగా నష్టపోతారని, ప్రభుత్వం అందజేసే అన్నదాత సుఖీభవ, సున్నా వడ్డీ పంట రుణాలు, పంటల భీమా, పంట నష్ట పరిహారంలాంటివి పొందలేరని, వారు పండించిన పంట కూడా అమ్ముకునేందుకు అవకాశముండదని మండల వ్యవసాయాధికారి వి. రమేష్‌బాబు అన్నారు. శనివారం మండల పరిధిలోని పెదమట్లపూడి, చినమట్లపూడి సచివాలయాల పరిధిలో పంటసాగుదారుల హక్కు పత్రంపై అవగాహన సదస్సు నిర్వహించారు. మండల తహశీల్దారు జి. నాంచారయ్య అధ్యక్షత వహించి మాట్లాడుతూ కౌలు రైతులకు సీసీఆర్‌సీ కార్డులు అందజేసేందుకు గ్రామ సభలు నిర్వహిస్తున్నామని, ఆయా గ్రామ సచివాలయాల్లోని గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించి కార్డులు పొందాలన్నారు. కార్డు తీసుకున్న కౌలు రైతులు 11 నెలల వరకు పండించే పంటపై హక్కు కలిగి వుంటారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బి. శ్రీనివాసరావు, వ్యవసాయ విస్తరణాధికారి కె. నాగశ్రీనివాసరావు, పెదమట్లపూడి సర్పంచ్ లుక్కా వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు షేక్ కరిముల్లా, గ్రామ రెవెన్యూ అధికారి జి. విజయలక్ష్మి, గ్రామ వ్యవసాయ సహాయకులు గంగాపార్వతి, మణికర, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కొలగానివారిపాలెంలో బీట్ ది హీట్




నగరం, మేజర్‌న్యూస్ : స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర ప్రోగ్రాంలో భాగంగా మండల పరిధిలోని 27 గ్రామ పంచాయితీల్లో బీట్ ది హీట్‌పై మండల స్థాయి అధికారులు దృష్టి సారించారు. శనివారం మండ పరిధిలోని కొలగానివారిపాలెంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీఓ బి. శ్రీనివాసరావు పాల్గొన్నారు. గ్రామంలో చలివేంద్రం ప్రారంభించారు. అనంతరం మొక్కలు నాటి, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పనులను పర్యవేక్షించారు. చేయి చేయి కలుపుదాం-స్వచ్ఛ ఆంధ్రా సాధిద్దాం అంటూ స్వర్ణాంధ్రపై ప్రతిజ్ఞ చేశారు. స్వచ్ఛాం ధ్రపై ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ఎనర్జీ వర్కర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్‌లో భాగస్వాములు కావాలి




పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్ద దోర్నాలలోని గ్రామపంచాయతీ ఆవరణంలో ఆదివారం.స్వచ్ఛరహితంగా రూపొందించేందుకు 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పేర్కొన్నారు. మధ్యాహ్నం చలివేంద్రాన్ని ప్రారంభించారు. 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమాలను నిర్వహించారు. పరిసరాలలో ఉన్న చెత్తను, ప్లాస్టిక్‌ను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిశుభ్రమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుతూ, దేశంలో అగ్రస్థానంలో నిలిపే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర దివస్ కార్యక్రమం అమలుకు ప్రత్యేక చర్యలు తీసుకుందన్నారు. అనంతరం పాల్గొన్న వారందరి చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సచివాలయం అధికారులు, సిబ్బంది, మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరి హారిక, ఎంపీడీవో ఎం. నాసర్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ ఎల్.వరలక్ష్మి, మేజర్ పంచాయతీ సెక్రెటరీ శివ కోటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జునరెడ్డి, జనసేన అధ్యక్షులు కేతి వెంకట మురళి, బట్టు సుధాకర్ రెడ్డి, దొడ్డ శేషాద్రి, చంటి, దేవయ్య, ఎస్కే మంజూరు, ఎస్.కె. మాబు, రామ్‌శెట్టి కృష్ణ, గుర్రాల ప్రసాదు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి: ఎస్పీ





సూర్య ప్రతినిధి బాపట్ల: సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి అని భావితరాల ఆరోగ్యకరమైన వాతావరణమే లక్ష్యంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మే 17న శనివారం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ లు, కార్యాలయాలలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం జిల్లా పోలీసులు నిర్వహించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు జిల్లా ఎస్పీ స్వయంగా పాల్గొని చెత్త, వ్యర్థాలను తొలగించి పరిసరాలు పరిశుభ్రం చేశారు. గుణపం, పారలు, చీపురులు చేతబట్టి పిచ్చి మొక్కలు తొలగించారు. చెట్లకు పాదులు తీసి నీరు పోశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెలలో 3వ శనివారం నిర్వహించబడుతుందన్నారు. స్వచ్ఛత అంటే కేవలం శుభ్రత మాత్రమే కాదు - అది మన అభివృద్ధికి పునాదని, శుభ్రమైన పరిసరాలు మన ఆరోగ్యాన్ని కాపాడతాయన్నారు. పోలీస్ స్టేషన్/కార్యాలయాల పరిసరాలు శుభ్రంగా ఉండాలన్నారు. పరిశుభ్రమైన పర్యావరణం మానసిక ప్రశాంతతను పెంచుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, ఎఆర్ డిఎస్పీ పి.విజయసారది, ఎస్బి ఇన్స్పెక్టర్ నారాయణ, ఆర్.ఐ మౌలుద్దీన్ ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి




నిజాంపట్నం, మేజర్‌న్యూస్: స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మే నెలలో వేడిని తగ్గించండి ఇతివృత్తినికి అనుగుణంగా విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించాలని జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య సూచించారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి ఆదేశాలతో పంచాయతీ కార్యదర్శి మోడీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం అధికారులు, సచివాలయ సిబ్బంది, మరియు గ్రామస్తులతో కలిసి స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించి పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జడటిసి సుబ్బయ్య మాట్లాడుతూ స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర దివాస్ కార్యక్రమంలో భాగంగా పర్యావరణ స్థిరత్వం, సమాజ వాతావరణం, స్థితి స్థాపనకు ప్రోత్సహించే దిశగా కార్యక్రమాలను నిర్వహిం చాలన్నారు. ఈ మూడవ శనివారం వేడి ప్రభావాలను తగ్గించడానికి ప్రజల్లో అవగాహన పెంచడానికి మొక్కలు నాటాలని ఆయన తెలియజేశారు. అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛత, పచ్చదనం, పరిసరాల పరిశుభ్రతను జీవన శైలిలో ఒక భాగంగా అలవర్చుకునే దిశగా అవగాహన పెంచుకోవాలని ఆయన తెలియజేశారు. తాసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇళ్ల పరిశ ప్రాంతాలలో మొక్కలు పెంచుట ద్వారా వాతావరణ ఉష్ణోగ్రతలు తగ్గించుటకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర-స్వచ్ఛ్ ఆంధ్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నాజర్ ఖాన్, పంచాయత కార్యదర్శి మోడీ శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, మరియు పారిశుద్ధ్య కార్మికులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ ర్యాలీ




నిజాంపట్నం, మేజర్‌న్యూస్: యుద్ధంలో మరణించిన వీర జవాన్ మురళి నాయక్ ను చూసి దేశం మొత్తం గర్వపడుతుందని జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య అన్నారు. శనివారం మండల కేంద్రమైన నిజాంపట్నం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుబ్బయ్య పాల్గొని మాట్లాడుతూ సరిహద్దుల్లో ఎన్నో కష్టాలు పడుతూ దేశాన్ని కాపాడుతున్న జవాన్లకు చేతులెత్తి మొక్కలన్నారు. మన దేశం మన ఇండియా నినాదంతో సరిహద్దుల్లో ఉన్న వీర సైనికులు ఉగ్రవాదాన్ని అణిచివేయడానికి పాకిస్తాన్తో యుద్ధం చేసిన మన సైనికులందరికి సెల్యూట్ చేశారు. మరియు అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ మాట్లాడుతూ దేశ సైన్యంలో 25 సంవత్సరాల యువకుడు యుద్ధంలో పోరాడిన వ్యక్తిని మనమంతా గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాలు పట్టుకుని పరవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు, ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి, ఎంపీటీసీ నాజర్ ఖాన్, పంచాయతీ కార్యదర్శి మోడీ శ్రీనివాసరావు, ఏపిఎం మస్తాన్రావు, మాజీ సైనికులు, మరియు కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది., పారిశుద్ధ్య కార్మికులు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎరిక్షన్‌బాబు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలో మండల టీడీపీ యువ నాయకులు యలకపాటి బాబు సోదరి వివాహ మహోత్సవంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జున్ రెడ్డి, బట్టు సుధాకర్ రెడ్డి, సర్పంచ్ చిత్తూరి హారిక, దొడ్డ శేషాద్రి, ఈదర మల్లయ్య, చంటి, రావికింది నరసింహారావు, ఎస్కే మాబు, కటికల దానం తదితరులు పాల్గొన్నారు.



## పచ్చదనం పరిశుభ్రతకు పాటుపడాలి

వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: పచ్చదనం పరిశుభ్రతపై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ జిల్లా అధికారి వెంకటేశ్వర్లు తెలియజేశారు.స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఎక్సైజ్ కార్యాలయం వద్ద మొక్కలు నాటారు.స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ రవి, ఎస్ ఐ శ్రీకాంత్ సిబ్బంది పాల్గొ న్నారు.

## ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలి




నగరం, మేజర్‌న్యూస్ : స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా మండల పరిధిలోని సిరిపూడి శివారు మామిళ్ళపల్లిలో శనివారం ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించకపోతే ఆరోగ్యంపై ప్రభావం చూపుతోందని, ఎండ వేడిమి తట్టుకునేందుకు తీసికోవాల్సిన జాగ్రత్తలను పంచాయితీ కార్యదర్శి రహంతుల్లా ప్రజలకు వివరించారు. అనంతరం సిరిపూడిలో చేపట్టిన ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పనులను పర్యవేక్షించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు శ్రీహరి. పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర




భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మే మాసంలో బీట్ దా హిట్ ప్రోగ్రాం సందర్భంగా శనివారం గ్రామములోని ప్రజలకు చలివేంద్రాలు ఏర్పాటు చేయుట,రద్దీ ప్రదేశాలలో షేడ్స్ ఏర్పాటు చేయుట,ప్రభుత్వ కార్యాలయ భవనాలకు పై కప్పు కూల్ పెయింట్ వేయించుట,ప్రభుత్వ కార్యాల యాల రోడ్లకు ఇరువైపులా చెట్లు నాటించుట జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ దారా రవి కిరణ్ మైచెన్నయ్య,ఉప సర్పంచ్ బూర్లె రాంప్రసాద్,పంచాయతీ సెక్రెటరీ కోట శ్రీనివాసరావు సచివాలయ సిబ్బంది యానిమేట ర్స్, అంగన్వాడి సిబ్బంది,మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# సమస్యలకు పరిష్కారం చూపని సర్వసభ్య సమావేశం ఎందుకు?

## నీటి ఎద్దడిపై గళం విప్పిన సర్పంచ్‌లు
## గ్రామ అభివృద్ధి పనులు చేసినప్పుడు బిల్లులు ఎందుకు చేయట్లేదు

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి అధ్యక్షతన ఎంపీడిఓ చక్రపాణి ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మొదటిగా ఆర్‌డబ్ల్యూఎస్‌పై సమీక్షా నిర్వహించగా పోతలపాడు సర్పంచ్ గాయం శ్రీనివాసరెడ్డి నీటి బోర్లకు కొత్త నీటి మోటార్లు బిగించిన అయిదు నెలలుగా బిల్లులు చేయట్లేదని సభదృష్టికి తీసుకొచ్చారు. పనులు చేసాక బిల్లులు చేయకపోవడం ఏంటి అని ఆర్ డబ్ల్యూఎస్ ఏఈని అడిగారు సీతానాగుల వరం సర్పంచ్ తాటికొండ ఆంజనేయులు గ్రామంలో మూడు నీటి బోర్లు కాలిపోయి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని నాలుగు నెలల నుండి అధికారుల దృష్టికి తీసుకొచ్చిన పట్టించుకోవట్లేదని మరమ్మత్తులు చేద్దాం అని పంచాయితీ కార్యదర్శి ఆర్‌డబ్ల్యూ ఎస్ ఏఈ వచ్చి పరిశీలించి చెప్తే ఒకరి పై ఒకరు చెప్పు కుంటూ కాలయాపన చేస్తున్నారని సభదృష్టికి తీసుకువచ్చారు. ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ పోతలపాడులో నీటి మోటార్లు బిగించారో లేదో పరిశీలించి బిల్లు పెడతామని అన్నారు అనంతరం ఐసిడిఎస్ పై సమీక్ష నిర్వహించగా కేతగుడిపి సర్పంచ్ దూదేకుల పెద్ద మస్తాన్ కేతగుడిపి ఎస్ సి పాలెం లో అంగన్వాడీ భవన నిర్మాణం లేదని సభ దృష్టికి తీసుకొచ్చారు. కోప్షన్ అక్బర్ వలి మాట్లాడుతూ తర్లుపాడు ముస్లిం వీధిలో గల అంగన్వాడీ భవనం మధ్యలోనే నిలిచి పోయిందని అంగన్వాడీ భవన నిర్మాణం పూర్తి అయ్యేల చూడాలని కోరారు,



అనంతరం గృహనిర్మాణ శాఖపై సమీక్ష నిర్వహించగా ఇంజనీరింగ్ అసిస్టెంట్ రవి మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్టీ, బిసిలు గృహనిర్మాణం చేపట్టాలనుకునే వారికీ ప్రభుత్వం ఆధనంగా 50 వేల రూపాయలు ఇవ్వటం జరుగుతుందని, మధ్యలో నిలిచిన భవన నిర్మాణానికి అడ్వాన్స్ పేమెంట్ 15 వేల రూపాయలు ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు,జాతీయ ఉపాధి హామీ పథకం పై సమీక్ష పై ఏపిఓ బుల్లెన్ రావు మాట్లాడుతూ 14700 జాబ్ కార్డులకు 5లక్షల పనిదినాలు కల్పించేందుకు కృషి చేయాలనీ 50వేలు పనిదినాలు పూర్తి అయ్యాయని అన్నారు. సోప్ పిట్స్, పంచాయితీకి 15 ఫారం పండ్స్, కంపోస్ట్ పిట్స్ ఇంటి ప్రాంగణంలో ఏర్పాటు ఉందని అన్నారు ప్రజా అవసరాలపై మట్టి రోడ్లు, చెట్ల తొలగింపు వంటివి చేసే అవకాశం ఉందని తెలిపారు పారిశుధ్యం పై సమీక్ష నిర్వహించగా పిఎస్ బాలకృష్ణ మాట్లాడుతూ పారిశుద్యం గ్రామాల్లో శుభ్రంగా ఉంచాలని, డంపింగ్ యార్డ్‌లను శుభ్రంగా ఉంచుతూ చెత్తను వేరు చేస్తూ ఎరువులు తయారు చేయాలనీ అన్నారు తర్లుపాడు ఎస్‌సి హాస్టల్ ఎదురుగా ఉన్న మట్టి రోడ్డులో మురుగు నీరు అద్వానంగా ఉందని కాలువలు నిర్మాణం చేపట్టాలని, మట్టి తొలిచ్చి ప్రజలకు రాకపోకలకు ఉపయోగ యోగ్యంగా ఉంటుందని కోప్షన్ అక్బర్ వలి సభ దృష్టికి తీసుకొచ్చారు. తర్లుపాడు రథం బజారులో పంచాయితీ కార్యాలయం శిథీలావస్తలో ఉందని చెత్తను తలపిస్తూ అద్వానంగా ఉందని ప్రమాదం పొంచి ఉందని పూర్తిగా కూలగొట్టి ప్రభుత్వం నూతన కార్యాలయానికి తొడ్పాటు చేయాలనీ, తర్లుపాడులో ప్రజలకు కమ్యూనిటీ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలనీ కోప్షన్ అక్బర్‌వలి సభదృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ కేకకె కిషోర్ కుమార్, జడ్పిటీసి వెన్నా ఇందిరా తర్లుపాడు మండల ప్రజాప్రతినిధులు మండల అధికారులు పాల్గొన్నారు. సర్వసభ్య సమావేశానికి పిలిచి అవమానిస్తారా జడ్పిటీసి వెన్నా ఇందిరా, తర్లుపాడు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం ఎంపీడీఓ చక్రపాణి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించగా సమావేశానికి పిలిచి జడ్పిటీసి వెన్నా ఇందిరాకు మాట్లాడేఅవకాశం ఇవ్వకుండా సభ ముగించడంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వివాహితను పరామర్శించిన తేళ్ల అరుణ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : భర్త ఇంటి వారి వేధింపులతో ఓ వివాహిత ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. పురుగుమందు తాగి ప్రాణాలు తీసుకోవాలనుకుంది. రిమ్స్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న అపర్ణను మహిళా అభ్యుదయ సమితి రాష్ట్ర అధ్యక్షురాలు తేళ్ల అరుణ పరామర్శించారు. వివరాల్లోకి వెళితే... మండువవారిపాలెం గ్రామానికి చెందిన మండవ రామకృష్ణ అనే వ్యక్తితో మూడేళ్ల క్రితం అపర్ణకు వివాహం అయ్యింది. అతను మానసికంగా సరైన వ్యక్తి కాదని, తన భర్త పెదనాన్న మండవ రామ్మోహన్రావు మాటలు వింటూ తనను మానసికంగా శారీరకంగా హింసిస్తున్నాడని ఇటీవల కాలంలో బాధితురాలు మీడియా ముందుకు వచ్చింది. తన భర్త తరపు ఆస్తి కోసం తనపై లేనిపోని ఆరోపణలు చేస్తూ భార్య భర్తలకు కాకుండా గొడవలు సృష్టించి రెండు పర్యాయాలు తనపై దాడి చేశారని చెప్పింది. అయినా గాని తన భర్తతో సహజీవనం సాగించటానికి మొండిగా ప్రయత్నాలు చేస్తున్న తనపైతన తండ్రి తల్లిపై దాడి చేసి గాయపరిచారని అన్నారు. ఈ విషయమై మహిళాభ్యుదయ సమితి అధ్యక్షురాలు తేళ్ల అరుణ దగ్గరకు వెళ్ళగా ఆమె సహాయంతో జరిగిన ఘటనలపై తాలూకా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు. వెంటనే వారికి స్టేషన్ బెయిల్ వచ్చింది. వారు అయినప్పటికీ తమను ఏదో ఒక మాటలతో హింసిస్తూనే ఉన్నారని ఆమె పురుగుల మందు తాగింది. వెంటనే ఆమెను 108లో రిమ్స్ లోచేర్చగా ఆమె పరిస్థితి ఒకరోజు గడిస్తే గాని చెప్పలేమన్నారు. మహిళా అభ్యుదయ సమితి రాష్ట్ర అధ్యక్షురాలు తేళ్ల అరుణ పరామర్శించారు. అపర్ణకు న్యాయం జరిగేందుకు పోలీసులు కచ్చితంగా నిష్పక్షపాతంగా వ్యవహరించి బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అపర్ణ ఆత్మహత్యకు ప్రయత్నానికికారకులైన వారిని కఠినంగా శిక్షించాలని బాధితురాలికి వారి కుటుంబానికి న్యాయం జరిపించాలని డిమాండ్ చేశారు. పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన అపర్ణను వారి తల్లిదండ్రులను మహిళాభ్యుదయ సమితిరాష్ట్ర అధ్యక్ష, కోశాధికారులు తేళ్ళ అరుణ, బీరం అరుణలు వెళ్లి పరామర్శించారు.



## ఎండలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మొదటి పేజీ తరువాయి** జిల్లా కలెక్టర్ మొక్కను నాటారు. అనంతరం గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన పశువుల నీటి తొట్టెను, ఏర్పాటు చేసిన కంపోస్ట్ పిట్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించి వివరా లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం, స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంకు సంబంధించిన ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నంబూరు సూర్య నారాయణ, ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డిపిఓ వెంకట నాయుడు, డ్వామా పిడి జోసెఫ్‌కుమార్, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్‌ఈ బాల శంకరరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. వెంకటేశ్వరరావు, తహసీల్దార్ మధుసూదన్‌రావు, ఎంపిడిఓ క్రిష్ణ, ఈఓ ఆర్డి, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## భారత సేనకు అండగా యావత్ భారతావని

**మొదటి పేజీ తరువాయి** ప్రతి ఒక్కరు మద్దతుగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని గుర్తు చేశారు.తొలుత రోడ్ల వెంట మొక్కలు నాటారు. చలివేంద్రాన్ని ప్రారంభించి, ఉచిత మెడికల్ క్యాంపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి, ఆర్డీవో రామలక్ష్మి, బుడ చైర్మన్ సలగల రాజశేఖర్, గ్రామ సర్పంచ్ సజ్జ శ్రీలక్ష్మీతిరుపతమ్మ, బిజెపి నాయకులు మంద జనార్ధన్, టిడిపి నాయకులు జొన్నలగడ్డ విజయబాబు, గొట్టిపాటి పూర్ణకుమారి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, జనసేన నాయకులు వూసా రాజేష్, డాక్టర్ కనగాల మధుసూదన ప్రసాద్, మైనేని మురళికృష్ణ, గోపాళం సుబ్బారావు, చావలి గ్రామ సర్పంచ్ విష్ణుమొలకల శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, నియోజక వర్గ పరిధిలోని ఐదు మండలాల కు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ల దొంగ అరెస్టు

## రూ.15 లక్షల విలువైన ఒక ట్రాక్టర్, రెండు రోటవేటర్లు, రెండు ట్రక్కులు, ఒక ట్యాంకర్ స్వాధీనం

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: వివిధ ప్రాంతాల్లో చోరీకి గురైన ట్రాక్టర్ ట్రక్కుల కేసును పుల్లలచెరువు పోలీసులు ఛేదించినట్లు యర్రగొండపాలెం సీఐ ప్రభాకర్ తెలిపారు. జల్సాలకు అలవాటు పడి సులభంగా డబ్బులు సంపాదించాలని దురాశతో ట్రాక్టర్ దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని ఎట్టకేలకు పోలీసులు అరెస్ట్ చేశారు. మే నెల 11వ తేదీన పుల్లలచెరువు మండలంలోని కొండారెడ్డి కొష్టాలు ఇంటి వద్ద ఉన్న ట్రాక్టర్, ముటుకుల గ్రామంలో ఇటుక బట్టిల వద్ద ట్రాలీ పోయిందని ఇచ్చిన పిర్యాదు మేరకు పుల్లలచెరువు ఎస్ఐ, ఎఎస్ఐ, కానిస్టేబుల్లు ఒక టీంగా ఏర్పడి పుల్లలచెరువు పోలీస్ స్టేషన్ల పరిధిలో ట్రాక్టర్లు దొంగతనాలు చేస్తున్న వ్యక్తిని చాకచక్యంగా పట్టుకొని అరెస్టు చేసి అతని వద్ద ఒక ట్రాక్టర్ ఇంజిన్, రెండు ట్రక్కులను, రెండు రోటవేటర్లు, ఒక నీళ్ల ట్యాంకర్ స్వాధీనపరచుకున్నట్లు యర్రగొండపాలెం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్, ఎస్సై సంపత్ కుమార్ తెలిపారు. శనివారం పుల్లలచెరువు పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ కేసులో మే నెల 16వ తేదీన గుట్లపల్లి వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా పల్నాడు జిల్లా వినుకొండ మండలం మృత్యుంజయపురం గ్రామానికి చెందిన దూదేకుల






హుస్సేన్ అలియాస్ మాస్ అనే వ్యక్తి ట్రాక్టర్ వేసుకొని వస్తున్నడని విషయం తెలుసుకున్న పోలీసులు ట్రాక్టర్ పై వస్తున్న అతనిని ఆపి పరిశీలించగా అతనిపై అనుమానం రావడంతో అతనిని విచారించగా ఈ దొంగతనాలు చేసిందని అతనే అని ఒప్పుకోవడం జరిగిందని వారు తెలిపారు. అతని వద్ద నుంచి దొంగిలించిన ఒక ట్రాక్టర్, రెండు రోటవేటర్లు,రెండు ట్రక్కులు, ఒక ట్యాంకర్ పట్టుకున్నారు. అతనిని విచారించగా పుల్లలచెరువు పోలీస్ స్టేషన్ల పరిధిలో కొండారెడ్డి కొస్టలు, ముటుకులలో అలాగే త్రిపురాంతకంలో ఒక ట్రాక్టర్, రెండు రోటవేటర్లు, రెండు ట్రక్కులు,ఒక ట్యాంకర్ దొంగతనం చేశాడని హుస్సేన్ అలియాస్ మాస్ చెప్పాడని వారు తెలిపారు. దొంగతనం చేసిన వాటిని అమ్మటానికి తీసుకు పోతున్నట్లు తెలిపాడు. ముందుగానే పథకం ప్రకారం ట్రాక్టర్ ట్రక్కులను రోటోవేటర్లు,ట్యాంకర్ దొంగతనం చేశాడని తెలిపారు. ముద్దాయిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపుతున్నట్టు తెలిపారు. నిందితున్ని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన పుల్లలచెరువు ఎస్ఐ సంపత్ కుమార్, ఎఎస్సై ప్రసాద్ కానిస్టేబుల్ అరుణ్, నాగరాజు, సురేష్‌లను జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అభినందించారని సిఐ ప్రభాకర్ అన్నారు. ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com




## డాక్టర్ మురళీమోహన్‌ను అభినందించిన ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: గుంటూరులోని ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయంలో ఓల్డ్ లైబ్రరీ ఫ్రెండ్స్ అసోసియేషన్‌ను ఏర్పాటు చేసి అధ్యక్షుడిగా గ్రంథాలయాల లో చదువుతున్న నిరుద్యోగుల కోసం గుర్రం మురళీ మోహన్ చేస్తున్న సేవలను గుంటూరు ఎమ్మెల్యే నజీర్ కొనియాడారు. గ్రంథాలయం పాత విద్యార్థిగా గ్రంథాలయంకు సేవ చేయడం అభినందనీయమని డాక్టర్ మురళీ మోహన్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు,అచ్చమాంబ, గిరిబాబు, శివప్రసాద్ తదితరులు ఉన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర ధ్యేయంగా రాష్ట్ర అభివృద్ధి: మంత్రి పార్ధసారధి

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: స్వచ్ఛఆంధ్ర-స్వర్ణాంధ్ర ద్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖా మా చ్యులు కొలుసు పార్ధసారధి తెలియజేశారు.శనివారం వేమూరులో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని పురస్కరించుకొని గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా మెయిన్ రోడ్ లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు.అక్కడ నుంచి ర్యాలీగా ఎన్టీఆర్ పుర వేదిక వద్దకు చేరుకుని బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్త నుంచి సం పద సృష్టించే రీతిలో నేటి ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని, ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల న్నారు.జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు ప్రతి ఇంటిని సందర్శించి చెత్తను సేకరించాల న్నారు. చెత్తను సేకరించే విధానంపై పంచాయతీ కార్మికులకు అవగాహన సదస్సులు కూడా నిర్వహించడం జరిగిందని, సేకరించిన చెత్త ద్వారా తిరిగి ప్రజలకు ఉపయోగపడే రీతిలో రీసైక్లింగ్ చేయడం జరుగుతుందన్నారు.ఎమ్మెల్యే



నక్కా ఆనంద బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాన్ని సద్విని యోగం చేసుకుని గ్రామాలను బాగు చేసుకోవాల న్నారు.ఈ సందర్భంగా మొక్కలు నాటారు.కార్యక్రమంలో ఆర్డిఓ రామలక్ష్మి,బుడా చైర్మన్ సలగల రాజశేఖర్, తెలు గుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయి బాబా, గ్రామ సర్పంచ్ శ్రీ లక్ష్మి తిరుపతమ్మ,మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి పూర్ణ కుమారి,వివిధ శాఖల అధికారులు డ్వాక్రా మహిళలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే





మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలోనికి గడియార స్తంభం సెంటర్ వద్ద స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ పార్క్ వద్ద మొక్కలను నాటారు. అనంతరం భారత జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం పక్షుల కొరకు ఏర్పాటు చేసిన నీటి తొట్లలో నీరు పోశారు. అనంతరం మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అనంతరం గడియార స్తంభం సెంటర్ నుండి దోర్నాల బస్టాండ్ వరకు స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్లాస్టిక్ దూరంగా ఉండాలని, బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు, మెప్మా ఆర్పీలు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ వేడుకల్లో ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, మేజర్‌న్యూస్: నాగులుప్పలపాడు మండలం ఈదుముడి గ్రామంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహ ఆవిష్కరణ, టీడీపీ కార్యాలయం ప్రారంభోత్సవ వేడుకల్లో చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే సీనియర్ నాయకులు బాచిన గరటయ్య,జిల్లా పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ కామేపల్లి సీతరామయ్య కలసి ఎన్టీఆర్ విగ్రహాన్ని, టిడిపి కార్యాలయాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ సెక్రటరీ ఆడక స్వాములు, తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.



## ప్రజలు సమిష్టి కృషితోనే అభివృద్ధి: గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: ప్రజలు సమిష్టి కృషితో అభివృద్ధి సాధ్యం అని దర్శి నియోజకవర్గం టిడిపి ఇం చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శి మున్సి పాలిటీ ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛాంధ్ర- స్వర్ణంధ్ర కార్యక్రమంలో దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. దర్శి పౌరులతో మన ఊరు మనమే బాగుచేసుకోవాలని ప్రతిజ్ఞ చేయించారు. కూటమి ప్రభుత్వంలో దర్శి అభివృద్ధిలో మరో ముందడుగు నగర పంచాయతీగా ఉన్న దర్శి గ్రేడ్ 2 మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ అవ్వడం ఎంతో గర్వకారణమన్నారు. దర్శి పట్ట ణాన్ని సుందరంగా తీర్చిదిద్దుకున్నామన్నారు.. ఇది ప్రజల సమిష్టి కృషితోనే సాధ్యమని డాక్టర్ లక్ష్మి వివరించారు. డాక్టర్ లక్ష్మి తో పాటు టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి తహసీల్దార్ శ్రవణ్ కుమార్, సీఐ రామారావు, ఎస్ఐ మురళీ మున్సిపల్ కమిషనర్ మహేష్ , దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి – సుబ్బారావు, మండల టిడిపి అధ్యక్షులు, బిజెపి నాయకులు నారాయణ రెడ్డి, శ్రీనివాసరావు, జనసేన నాయకులు పుప్పాల పాపారావు, స్వచ్ఛంద సంస్థలు, మహిళలు, వివిధ హోదాల్లో ఉన్న టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## ప్రసన్నాంజనేయస్వామికి పంచామృతాభిషేకం

అద్దంకి, మేజర్‌న్యూస్: పసన్నాంజనేయస్వామి ఆలయం వద్ద జరుగుతున్న మహాకుంభాభిషేకంలో భాగంగా నాలుగోరోజు స్వామి వారి మూలవిరాటు పంచామృతాభిషేకం నిర్వహించారు. మూడు మహాసముద్రాలు, దేశంలోని పలు నదుల నుంచి సేకరించిన జలాలను 108 కళశాలలో ఉంచి గాయత్రి అమ్మవారి దేవాలయం వద్దకు చేర్చారు. ఆమేరకు శనివారం ఉదయం కళాశాల్లోని సముద్ర, నదీ జలాలను ప్రధానదాతలు కోట శ్రీనివాస కుమార్, కాట్రగడ్డ అనిల్ కుమార్, గుంజి కృష్ణారావు, నలమలుపు విజయభాస్కరరెడ్డి తోపాటు ఆలయ సహాయ కమిషనర్ ఎం. తిమ్మానాయుడు దంపతులు వెంట తీసుకొచ్చి మూలవిరాట్ కు అభిషేకం నిర్వహించారు. ఈకారణంగా నూతన ఆలయం ప్రాంగణం వద్ద భక్తుల రద్దీ పెరిగింది. అయితే ఇతరులెవరినీ అనుమతించకుండా కేవలం ఏకాంతసేవ పేరుతో దాతలు సహాయ కమిషనర్, ఋత్విక్కు మాత్రమే క్రతువు నిర్వహించారు.



## స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్రలో ప్రజలు భాగస్వాములు కావాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల మూడవ శనివారం చేపడుతున్న 'స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములై పర్యావరణ సంరక్షణ కోసం మొక్కల పెంపకం ఆవశ్యకతను గుర్తించాలని శాసనస భ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి తెలియజేశారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో భాగంగా కనిగిరి పురపాలకసం ఘము ఆధ్వర్యంలో కనిగిరి పట్టణంలో 'బీట్ ది హీట్' అంశంపై పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేలా మొక్కలను నాటి సంరక్షించే చర్యలను శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ వేసవి ఉష్ణోగ్రతలు తగ్గించే ందుకు, ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలను విరివిగా నాటి సంరక్షించాలని సూచించారు. స్వయం సహాయక బృందాల ఆధ్వర్యంలో పర్యావరణ పరి రక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పర్యావరణహి తమైన వస్తువుల ఉత్పత్తి, వినియోగంపై మహిళలకు అవగా హన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మునిసి పల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో ప్రజల ందరూ భాగస్వామ్యులు కావాలని వారు ఆకాంక్షించారు. మొక్కలను నాటి సంర క్షించడం, పార్కులను అభివృద్ధి చేయడంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ పర్యావరణ పరిరక్షించేందుకు కృషి చేస్తామని మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ డానియల్ జోసెఫ్, మునిసిపల్, సచివాలయ, మెప్మా సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పోలేరమ్మకు పసుపు కుంకుమలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పాతనందాయపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ పోలేరమ్మ తిరునాళ్ళ మహోత్సవంలో భాగంగా అక్కల రమణా రెడ్డి అరుణ దంపతులు డప్పు వాయిద్యాలు ,మేళతాలలతో పసుపు కుంకుమలు సమర్పించారు. అమ్మవారిని ప్రత్యేక వాహనంలో ఉంచి నగరోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అక్కల రమణారెడ్డి, కుంచాల సూర్యనారాయణరెడ్డి,పేద నాగిరెడ్డి,కావూరి ముసలారెడ్డి,మురలిరెడ్డి,రావి నరసారెడ్డి, కుంచాల అయ్యప్పరెడ్డి,అక్కల గోపిరెడ్డి,సుబ్బారెడ్డి ,సుబ్రహ్మణ్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు









# సెల్యూట్.. సెల్యూట్.. సెల్యూట్

**-ఘనంగా "తరంగా ర్యాలీ"**
**ఆపరేషన్ సింధూర్‌లో ప్రాణాలు కోల్పోయిన "మురళి నాయక్"కు ఘన నివాళులు**
**-భారత రక్షణ దళాలకు వందనం**
**400 అడుగుల జాతీయ జెండాతో భారీ ర్యాలీ**

చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణం జాతీయతతో నిండిపోయింది. "ఆపరేషన్ సింధూర్" విజయ వంతమైన సందర్భంగా చీమకుర్తి మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య ఆధ్వర్యంలో శనివారం భారీ "తరంగా ర్యాలీ" నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్, బిజెపి సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే దార సాంబయ్య, జనసేనపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరి బాబు, అధికా రులు, టిడిపి జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, మెప్మా మహిళలు, విద్యార్థులు భారీగా పాల్గొన్నారు. తొలుత నెహ్రూ నగర్ బీసీ హాస్టల్ వద్ద ఆపరేషన్ సింధూర్లో ప్రాణాలు కోల్పోయిన "మురళీ నాయక్" చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం ర్యాలీగా మెయిన్ మెయిన్ రోడ్డు నుండి బస్టాండ్ సెంటర్ వరకు సుమారు



400 అడుగుల జాతీయ జెండాతో భారీ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ మహిళల సింధూరం తుడిస్తే ఏమి జరుగుతుందో "ఆపరేషన్ సింధూర్" నిరూపించిం దన్నారు. ఉగ్రవాదులు భారతదేశం వైపు కన్నెత్తి చూడకుండా గట్టిగా జవాబు ఇచ్చారన్నారు. భారత రక్షణ దళాల పరాక్రమాన్ని దేశ ప్రజలంతా చూశారన్నారు. భారతదేశం మరింత శక్తివంతమైన దిశగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు, బిజెపి పార్టీ నాయకులు, మండల స్థాయి అధికారులు, పోలీసులు, కౌన్సిలర్లు, వైస్ చైర్మన్లు, కోఆప్షన్ సభ్యులు, పార్టీలకు అతీతంగా పట్టణ ప్రజలు, సచివాలయ ఉద్యోగులు, ఎన్.సీ.సీ., విద్యార్థులు., మున్సిపల్ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది తదితరులు భారీగా పాల్గొన్నారు.

## గ్రంధాలయానికి శాశ్వత స్థలాన్ని సేకరించాలి



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: కొత్తపట్నం గ్రంధాలయానికి శాశ్వతంగా స్థలాన్ని సేకరించిన కృషి చేయాలని ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి శనివారం కొత్తపట్నం గ్రంధాల శాఖను ఆమె ఆకస్మిక తనిఖీ జేశారు. కొత్తపట్నం శాఖా గ్రంధాల యంను ఆకస్మిక తనికి చేశారు తదుపరి రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తపరచినారు. సభ్యత్వాలు పెంచ మని, సెస్సుకొరకు స్థల సేకరణ కొరకు కృషి చేయవల్సిందిగా చెప్పారు. సమ్మర్ క్యాంపులో విద్యార్థులు చేసిన కొన్ని ఎక్సపెరిమెంట్స్‌ను డ్రాయింగ్ చూసి విద్యార్థుల ప్రతిభను మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాల కుడు సి. హెచ్.అజయ్‌బాబు రిసోర్స్ పర్సన్ పి.శ్రీను,విద్యార్థులు పాల్గొన్నారు.

## చూపు లేని వారి కోసం నిరంతరం వైద్య శిబిరాలు

**- ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి**



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరిలో జననీ చారిటబుల్ ట్రస్ట్, శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన మెగా ఉచిత నేత్ర వైద్య శిబిరంకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. వైద్య శిబిరంలో హాజరైన వారికి బీపీ, షుగర్ పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించ బడ్డాయి. గతంలో కంటి ఆపరేషన్ చేయించుకున్న వారికీ కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సందర్శించి, హాజరైనవారితో మాట్లాడి నిరంతరం వైద్య శిబిరాలు నిర్వహిస్తూనే ఉంటానని ఇకపై ప్రతి నెల 3వ శనివారం రోజు ఈ కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ప్రకటిం చారు. వైద్యుల సేవలను అభినందించారు. వైద్య శిబిరానికి మొత్తం 292 మంది హాజరయ్యారు. వీరిలో 262 మంది కంటి ఆపరేషన్‌కు ఎంపిక య్యారు. ఆపరేషన్లకు గాను 18న 62 మంది, 20న 111 మంది 22న 88 మంది ఈ దశల వారీగా ఎంపికైన వారిని ఉగ్రనరసింహారెడ్డి ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనాల ద్వారా శంకర కంటి ఆసుపత్రికి తరలించనున్నారు.

# మన బలం బలగం సాయుధ దళాలే

**వంద అడుగుల భారీ త్రివర్ణ పతాకంతో విజయోత్సవ ర్యాలీలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ**







దర్శి, మేజర్‌న్యూస్: భారత్ మాతాకీ జై వందేమాతరం అంటూ నినాదాలతో దర్శి పట్టణం మారు మ్రోగింది. వీర సైనికులకు మద్దతుగా మన ఎన్డీఏ ప్రభుత్వం ఇచ్చిన పిలుపుమేరకు శనివారం ఉదయం దర్శి పట్టణంలో త్రివర్ణ పతాకాలతో వందేమాతరం నినాదాలతో భారత్ మాతాకీ జై అంటూ తిరంగా ర్యాలీ కురిచేడు రోడ్డు నుండి గడియార స్థంభం వరకు సాగింది. ఈ సందర్భంగా దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ ఉగ్రవాదులపై పోరాడుతున్న సైనికులకు సెల్యూట్ చేశారు. అన్ని రంగాలలో దేశం దూసుకుపోతుంటే పాకిస్థాన్ వంటి కొన్ని దేశాలు అభివృద్ధికి నోచుకోకుండా ఉగ్రవాదంతో అసూయతో కుట్రలు చేస్తున్నారు. ఎన్ని కుట్రలు చేసినా భారత్ తలగ్గే పరిస్థితి లేదని మన సైన్యం జవాబు ఇచ్చింది. మన దేశ బలం బలగం సాయిదళలేనని తేల్చి చెప్పారు. మోడీ జరుపుతున్న రాజీలేని పోరాటానికి మనందరం మద్దతు



తెలుపుదాం. భారత్‌పై పాకిస్తాన్ కుట్రలు నడవవని మరోసారి రుజువైంది. ఈ పోరాటంలో అసువులు బాసిన మురళి నాయక్ కుటుంబానికి జోహార్లు అర్పిద్దాం. మురళి నాయక్ కుటుంబానికి మన కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తూ 50 లక్షల నగదు రివార్డుతో పాటు ఐదు ఎకరాల భూమిని కూడా ప్రకటించింది. తిరంగా ర్యాలీలో దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీతో పాటు టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు, దర్శి మున్సిపల్ కమిషనర్ మహేష్, దర్శి మండల తహసీల్దార్ శ్రవణ్ కుమార్, సీఐ రామారావు ఎస్ఐ మురళి, మాజీ సైనిక ఉద్యోగులు, ఉపాధ్యాయులు, తాళ్లూరు మండల ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, టిడిపి మండలపార్టీ అధ్యక్షులు నాగులపాటి శివకోటేశ్వర రావు, పిడతల నేమిలయ్య, కూరపాటి శ్రీను, బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి, బిజెపి నాయకులు తిండి నారాయణరెడ్డి, మాడపాకుల శ్రీనివాసరావు, జన సేన నాయకులు పుప్పాల పాపారావు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, డ్వాక్రా సంఘాలు, యువత, మహిళలు కూటమి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. దర్శి పట్టణం ఎన్టీఆర్ పార్క్ నుంచి ప్రారంభమైన ప్రదర్శన దర్శి క్లాక్ టౌవర్‌కు సాగింది.

## కేర్ వాలంటరీ ఆర్గనైజేషన్ సేవలు అభినందనీయం

**- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు పరంజ్యోతి -**




చీరాల రూరల్, మేజర్‌న్యూస్: చీరాల రూరల్ విద్యార్థులకు ట్యూషన్ సెంటర్ ను నిర్వ హిస్తూ వారి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న కేర్ వాలం టీర్స్ ఆర్గనైజేషన్ సేవలు అభినందనీయమని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మల పరంజ్యోతి ప్రశంసించారు. ఐక్య నగర్‌లోని స్థానిక బిఎస్పీ కార్యాలయంలో కేర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా ట్యూషన్ సెంటర్‌ను నిర్వహించడం జరిగింది. ఈ ట్యూషన్‌లో ఉత్తీర్ణత సాధించిన పదవ తరగతి విద్యార్థులకు, ట్యూషన్‌కి వచ్చిన విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, వాటర్ బాటిల్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి.ఎస్.పి రాష్ట్ర అధ్యక్షులు బొమ్మల పరంజ్యోతి, సతీమణి దంపతులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు గౌర్రిపాటి రవి, ఆర్గనైజేషన్ ప్రతినిధులు ఎం.రత్నకుమారి, డి.మహేశ్వరి నాగమ్మ, పలువురు పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛాంధ్ర

దొనకొండ, మేజర్‌న్యూస్: ప్రతి నెల మూడవ శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం దొనకొండ సచివాలయం 1 నందు నిర్వహించారు ఈ కార్యక్రమం జిల్లా పరిషత్తు ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి మరియు దొనకొండ మండల పరిషత్ ప్రత్యేక అధికారి పి బాలమ్మ పర్యవేక్షణలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ సూచనల మేరకు మన గ్రామాని మనమే శుభ్రం చేసుకోవాలన్నారు. ఇది ప్రజల సమిష్టి కృషితోనే సాధ్యం అవుతుందన్నారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్-స్వర్ణాంధ్రప్రదేశ్ ప్రతిజ్ఞ చేయించారు.



వేసవి తాపానీ నివారణ నిమిత్తం మజ్జిగ పంపిణీ చేశారు.

అనంతరం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు నిర్వహిస్తున్న కుట్టుమిషన్ల శిక్షణ కార్యక్రమం వద్ద మహిళలకు పారిశుద్ధ్య నిర్వహణపై ప్లాస్టిక్ కవర్ల నివారణపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆర్ఐ రామారావు, ఆర్‌డబ్ల్యూయస్ ఏఈ కిరణ్ కుమార్, ఉపాధి హామీ ఏపీఓ కళ్యాణి, కార్యదర్శులు కృష్ణమూర్తి, శ్రీనివాసులు, స్వచభారత్ మండల రీసోర్స్ కో ఆర్డినేటర్ పి.రమేష్, సచివాలయం సిబ్బంది పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## నగరి ఎమ్మెల్యే భానుని కలసిన అప్పిశెట్టి



గిద్దలూరు, మేజర్ న్యూస్: చిత్తూరు జిల్లా నగరి ఎమ్మెల్యే భానును వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేని శాలువాతో సన్మానించారు. ప్రకాశం జిల్లా భారతీయ జనతా పార్టీ గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ పుంగనూరు అసెంబ్లీ కన్వీనర్ మదన్మోహన్ కలవడం జరిగింది.

## ఉచిత వేసవి శిక్షణా శిబిరం



పెద్ద దోర్నాల, మేజర్న్యూస్: శాఖా గ్రంథాలయం దోర్నాల నందు శనివారం ఉచిత వేసవి శిక్షణ తరగతులకు హాజరైనటువంటి విద్యార్థినీ విద్యా ర్థులు 13 మంది మొదట విద్యార్థినీ విద్యార్థుల చేత పుస్తకములు చదివించారు. ఫ్యాకల్టీ ఎల్.శివ మంజులా దేవి విద్యార్థిని విద్యార్థులకు యోగ క్విజ్ మొదలగు పోటులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకుడు డి.వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాల యానికి వచ్చి గ్రంథాలయ శాఖ వారు నిర్వహించు ఉచిత వేసవి శిక్షణ కార్యక్రమంలో వినియోగించుకోవాలని కోరారు. అలాగే ప్రతి విద్యార్థిని విద్యా ర్థులు సభ్యత్వం తీసుకొని పుస్తకాలను ఇంటికి తీసుకొని వెళ్లి చదువుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని గ్రంథపాలకుడు డి.వెంకటసుబ్బారెడ్డి తెలియజేశారు.

## గ్రంథాలయానికి స్థలం కేటాయింపు: తహశీల్దార్



అద్దంకి, మేజర్న్యూస్. చారిత్రక నేపథ్యం కలిగిన అద్దంకిలో గ్రంథాలయం నెలకొల్పేందుకు గాను రెవిన్యూ అధికారులు పది సెంట్ల భూమిని కేటాయిస్తూ తహశీల్దార్ జీ శ్రీచరణ్ ఉత్తర్వులు ఇచ్చారు. ఎన్నెస్పీ కార్యాలయం ఆవరణలోని వెలుగు కార్యాలయం ఎదుట గల పది సెంట్ల భూమిని గ్రంథాలయానికి కేటాయించారు. గ్రంథాలయ సాధన సమితి పేరుతో స్థలం కోసం కొన్నేళ్లపాటు అద్దంకిలో ఉద్యమం కొనసాగింది. ఎట్టకేలకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ కృషితో ఎన్నెస్పీ కార్యాలయ ఆవరణలో గ్రంథాలయానికి స్థలం కేటాయించడం పట్ల ప్రజాసంఘాల నేతలు మన్నం త్రిమూర్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రంథాలయానికి కేటాయించిన స్థల పత్రాలను శనివారం ఉదయం గ్రంథపాలకురాలు వసుంధర దేవి, రిటైర్డ్ గ్రంథపాలకుడు సుగుణరావుకు అందించారు.

## దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం



పామూరు, మేజర్న్యూస్: వేసవి కాలంలో ప్రయాణికులు, ప్రజల దాహార్తి తీర్చేందుకు కూలింగ్ ఫిల్టర్ మిషన్ను ప్రారంభించడం జరిగిందని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్ రావు అన్నారు. శనివారం మండలంలోని బొట్లగూడూరు గ్రామంలో కూలింగ్ ఫిల్టర్ మిషన్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, టిడిపి విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, ఎంపీడీఓ యల్.బ్రహ్మయ్య, ఇఓపిఆర్డి జి.అరవింద, పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, సర్పంచ్ ఎర్రగొర్ల బాల, టిడిపి నాయకులు కోటపాటి రాజా, గుర్రాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆపరేషన్ సింధూర్



భట్టిప్రోలు, మేజర్న్యూస్: మే నెల మూడో శనివారంను పురస్కరించుకుని స్వర్ణాంధ్ర-స్వచ్ఛంద్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక భట్టిప్రోలు మండల పరిషత్ కార్యాలయం ఎదుట బీట్ ద హీట్(ఎండ తీవ్రతను తగ్గించుకొనుటకు)పై తీసుకోవాల్సిన చర్యల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఆ కార్యక్రమంలో భాగంగా వేసవిలో చలివేంద్రాల ఏర్పాటు, ఆఫీసు మరియు ఇంటి పైకప్పులపై కూలింగ్ పెయింట్ వేయించుకొనుట, మరియు చెట్లను నాటడం,బస్టాండ్ వద్ద,పార్కింగ్ ప్రదేశాలలో షేడ్ నెట్స్ ఏర్పాటు చేయడం గురించి అధికారులకు, ప్రజలకు వివరించడం జరిగింది. స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ మరియు మానవహారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం తో పాటుగా ఉగ్రవాదంపై పోరులో మన సైనికులు చూపించిన ధైర్య సాహసాలను కీర్తిస్తూ మండల పరిషత్ కార్యాలయం నుండి ఆపరేషన్ సింధూర్, తిరంగా యాత్ర నిర్వహించారు. జాతీయ జెండాలతర్యాలీ నిర్వహించడం చూపరులను ఆకట్టుకుంది.సైనిక పోరులో అమరుడైన మురళి నాయక్ కు జోహార్లు చెప్పి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బి.వేణుగోపాల్, ఎంపీడీవో ఎస్.వెంకటరమణ, డిప్యూటీ ఎంపీడీవో టీ.ఊహారాణి,ఆర్ ఐ తన్నీరు లీలా ఫణి కుమార్,ఏపీఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ, ఏపీఓ శివపార్వతి, హౌసింగ్ ఏఈ రేవతి సౌమ్య, వీఆర్వోలు,అంగన్వాడి సూపర్వైజర్లు,వెలుగు సిబ్బంది,డ్వాక్రా మహిళలు, కార్యాలయ సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## భారత్ జవాన్లకు సెల్యూట్



గిద్దలూరు, మేజర్న్యూస్: పిడతల రమేష్ రెడ్డి మాట్లాడుతూ పెహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది అమాయక పర్యాటకులపై ఉగ్రవాదులు ఘాతుకమునకు వ్యతిరేకంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ప్రధాన్ మోదీ బలమైన సంకల్పానికి నిదర్శనము. దేశములోని అన్ని ప్రతిపక్ష పార్టీలు ప్రధాని మోదికి ప్రతి నిర్ణయమునకు అనుకూలంగా ఉన్నాయి. ఉగ్రవాదులను పూర్తిగా అంతము చేయడమే లేదా భారత్కు అప్పగించడమే పాకిస్తాన్ చేయాలి. దీంతో పాటు (పిఓకె) కూడా ఖాళీ చేస్తే అప్పుడు భారతదేశము చర్చలు జరుపుతుంది. మన ఏజన్సీల ఖచ్చితత్వము, భారత్ త్రివిధ దళాల అద్భుతమైన స్ట్రైక్ కెపాసిటీ ఎంట్ ఆపరేషన్ సింధూర్ ద్వారా ప్రపంచానికి తెలిసింది. ఉగ్రవాదాన్ని రూపామాపాలనే లక్ష్యంతో పనిచేస్తున్న భారతదేశ రక్షణ కోసం ఆంధ్ర, కర్నాటకల్లోని సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయాల్లో ఇంద్రకీలాద్రి దుర్గమ్మ, అరసవల్లి సూర్య నారాయణస్వామి ఆలయము, మసీదుల్లో, చర్చీల్లో ప్రార్థనలు చేపించిన జనసేనాలకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో గిద్దలూరు బిజెపి నాయకులు రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు పిడతల రమేష్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జేవీ నారాయణ, పంట శివ మల్లారెడ్డి, ప్రకాశం జిల్లా ఓబీసీ మర్చ ప్రధాన కార్యదర్శి దూదేకుల బాదుల్లా, గిద్దలూరు టౌన్ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కొప్పుల నరసింహులు, జిల్లా సెల్ కన్వీనర్ ఓబీసీ మోర్చా మహేష్ అనుష స్కూల్ యాజమాన్యం, స్కూల్ విద్యార్థులు, విద్యార్థినిలు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## మెడికల్ క్యాంపును ఎంపిడిఓ పరిశీలన



సంతనూతలపాడు, మేజర్న్యూస్: ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా సంతనూతలపాడు రెండవ సచివాలయంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును శనివారం ఎంపిడీవో డి.సురేష్ బాబు పరిశీలించి వైద్య సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ప్రజలు ఈ మెడికల్ క్యాంపును సద్వినియోగపరుచుకోవాలని ఎంపీడీవో సురేష్ బాబు కోరారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు ఆరోగ్య కేంద్రం వైద్యులు నాగరాజు, వైద్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో రూ.50లకే సభ్యత్వం



టంగుటూరు, మేజర్న్యూస్: స్థానిక శాఖ గ్రంథాలయంలో 50 రూపాయలకే సభ్యత్వం లభించునని గ్రంథాలయ నిర్వాహకులు జి.వర్ధన రాజ్ తెలిపారు. శనివారం వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు పలు పుస్తకాలను చదువుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకున్నట్లు తెలిపారు. వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు బిస్కెట్లు, మజ్జిగ ప్యాకెట్లు అందించినట్లు వర్ధన్ రాజు తెలిపారు.

## అర్చకులు నరసింహచార్యుల దంపతులకు సత్కారం



మార్కాపురం రూరల్, మేజర్ న్యూస్: పట్టణంలో వేములకోట రోడ్లో వెలసిన శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు ప్రధాన అర్చకత్వం నిర్వహిస్తున్న ఏవీకే నరసింహ చార్యులు ఇప్పటివరకు 12 సంవత్సరాలు ప్రధాన అర్చకులుగా పనిచేశారు. 13 బ్రహ్మోత్సవాలు ఆయన ఆధ్వర్యంలో నిర్వహించారు. అమెరికా దేశంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు అర్చకత్వం నిర్వహించడానికి వెళుతున్న సందర్భంగా మార్కాపురం శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థాన కమిటీ సభ్యులు శనివారం దృశ్యాలు వలతో పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు చెక్కా మాలకొండ నరసింహులు మాట్లాడుతూ ప్రధాన అర్చకులు అమెరికా వెళ్లడం తప్పని పరిస్థితి అని ఇలాంటి అర్చక స్వామి మన ఆలయాన్ని వదిలి వెళ్ళటం మా అందరికీ చాలా బాధాకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రధాన కార్యదర్శి ఊటుకూరి రామకృష్ణ, చెక్క చిన్న మాలకొండ నరసింహారావు, ఊటుకూరి సురేష్, గంగిశెట్టి వెంకటేశ్వర్లు, ఏరువ దేవిరెడ్డి, కొత్రపోలు వెంకటరెడ్డి, నికరంపల్లి వెంకటేశ్వర రెడ్డి, చక్క బాలచంద్రరావు, జూటూరి రమేష్ బాబు మహిళా కమిటీ అధ్యక్షురాలు ఊటుకూరి జానకి, గౌరవ అధ్యక్షురాలు చక్కా రాజ్యలక్ష్మి, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్రలో తహశీల్దార్



కొమరోలు, మేజర్న్యూస్: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ డి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో సిబ్బంది కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా కార్యాలయంలో లోపల, కార్యాల యం వెలుపల, పరిసర ప్రాంతాల్లో ఉన్న చెత్తను వ్యర్థాలను పరిశీలించి శుభ్రపరచడం జరిగింది. ప్రతి మూడో శనివారం ప్రభుత్వం ప్రత్యేకంగా సాస కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నందున సిబ్బంది అందరూ కూడా పాల్గొని, కార్యాలయాలను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వడం, ప్రజలకు అవగాహన పరచడం ద్వారా ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చడమే కాకుండా, స్వచ్ఛంద స్వర్ణాంధ్రగా సాధించు కోవటానికి వీలవుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య, మండల సర్వేయర్ సిల రాన్, సిబ్బంది నాయక్, రంగా, శ్రీవిద్య, వీఆర్వోలు, సర్వేయర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏలూరి వెంకటేశ్వర్లుకు శుభాకాంక్షలు వెల్లువ



పామూరు, మేజర్న్యూస్: టిడిపి ఒంగోలు పార్లమెంటు తెలుగు రైతు అధ్యక్షులు ఏలూరి వెంకటేశ్వర్లుకు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఆయు రారోగ్యాలతో జీవించాలని కోరుకుంటున్నట్లు సోషల్ మీడియాలో తెలిపారు. టిడిపి పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, టిడిపి యువనేత పువ్వాడి రామకృష్ణ, కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు, పామూరు సూర్య రిపోర్టర్ ఉప్పుగండ్ల రమేష్, పువ్వాడి వెంకటేశ్వర్లు(బిల్డర్), పువ్వాడి రామారావు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, మార్నేని రామకృష్ణ, సయ్యద్ అమీర్ బాబు, యిర్రి కోటిరెడ్డి, షేక్ గౌస్ బాషా, తదితరులు ఏలూరి వెంకటేశ్వర్లుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఉపాధి పనులు పారదర్శకంగా చేయాలి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గ్రామాల్లో చేస్తున్న ఉపాధిపనులు పారదర్శకంగా ఉండాలని మండల ప్రత్యేక అధికారి, డివిజినల్ అభివృద్ధి అధికారి కె.శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కె.అగ్రహారం పంచాయితీలో చేపడుతున్న ఉపాధి పనులను డివిఎల్‌డిఓ పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలు చేస్తున్న మట్టితవ్వకాలు ఊటకుంటల నిర్మాణం పనులు పరిశీలించి కూలీలు హాజరు పట్టీని తనిఖీ చేశారు. అనంతరం మండల

## : స్పెషలాఫీసర్ శ్రీనివాసరెడ్డి

స్పెషలాఫీసర్ శ్రీనివాసరెడ్డి కూలీలతో మాట్లాడుతూ పనికి తగిన వేతనం పొందేలా పనిచేయాలని ప్రభుత్వ నిర్దేశించిన కొలతల ప్రకారం కూలీలు పనిచేసి 307 రూపాయల కూలీలు వేసవి ఎండలు తీవ్రత దృష్ట్యా ఉదయం ఆరు గంటల నుండి పదిగంటల వరకు పనిచేసి తగిన వేతనం పొందాలని కూలీలకు తెలిపారు. అనంతరం రికార్డులు పరిశీలించి కూలీల హాజరు మస్టర్లు పరిశీలించి అర్హత కలిగిన ప్రతిఒక్కరికీ పనికల్పించాలని అవినీతి అక్రమాలకు ఉపాధి సిబ్బంది పాల్పడినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని బోగస్ మస్టర్లు లేకుండా ఉండాలని 18సంవత్సరాల వయస్సులోపు పిల్లలను రానివ్వకుండా చూసుకోవాలని ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా పనిచేయించాలని నీటినిల్వ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని అర్హత కలిగిన ప్రతిఒక్కరికీ జాబ్ కార్డులు మంజూరు చేయించి పని కల్పించాలని పనులు చేపడుతున్న ప్రాంతంలో కూలీలకు అవసరమైన తాగునీరు ఇతర వసతులు కల్పించాలని ఉపాధిసిబ్బంది బాధ్యతగా పనిచేసి ప్రభుత్వ లక్ష్యాన్ని అధిగమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కె.శ్రీనివాసరెడ్డి, ఏపీఓ శ్రీనివాసనాయక్, ఉపాధి సిబ్బంది ఉన్నారు.


## నగర పంచాయతీ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక పెద్దబస్టాండ్ సెంటర్లో శనివారం నగర పంచాయతీ కమిషనర్ కేఎల్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు.అందులో భాగంగా బీట్ ద హిట్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా టెంట్‌లతో బస్‌షెల్టర్ ఏర్పాటు చేశారు. అలాగే ప్రయాణికుల సౌకర్యార్థం చలివేంద్రం లో మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతీరావు,టిడిపిరాష్ట్రకార్యదర్శి గునుపూడి భాస్కర్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మొహమ్మద్, పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, మాజీ సర్పంచ్ కాటూరి చినబాబు, చిన్న చెరువు నీటి సంఘం అధ్యక్షులు చాగంటి వెంకట్రావు, మైనార్టీ నాయకులు ముల్లా ఖయ్యూం, వీరిశెట్టి సురేష్, రమేష్, ముల్లా రబ్బాని, ముల్లా జిలాని, షేక్ అల్లా బకాష్,మహిళా నాయకులు సోమిశెట్టి శ్రీదేవి, సరైనోడు, గిద్దలూరి శ్రీకాంత్,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఈదర విజయలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. అలాగే వేసవిని దృష్టిలో పెట్టుకుని పక్షుల కోసం మట్టి పిడతలలో నీటిని ఏర్పాటు చేశారు. ప్రతి సచివాలయంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. అనంతరం సిబ్బందిచే స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఈఓఆర్డి శోభన్‌బాబు, సూపరిటెండెంట్ శ్రీనివాసులు, జూనియర్ అసిస్టెంట్లు రవిచంద్రరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## వీధి నాటకాల ద్వారా ఎయిడ్స్‌పై అవగాహన



మార్కాపురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆశాదేల మేరకు జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ ప్రకాశం వారు కళాజాతర బృందాలను ప్రారంభించడం జరిగింది. స్థానిక హాండ్స్ ఆఫ్ కంఫాషన్ సొసైటీ (పి.యు) ఆధ్వర్యంలో ప్రసాద్ బాబు కళాజాత బృంద స్థానిక గడియార స్థంభం సెంటర్‌లో వీధి నాటకము ప్రదర్శించి హెచ్.ఐ.వి, ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు అనే విషయంపై అవగాహన కల్పించారు. హెచ్.ఐ.వి, ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రతలు తీసుకోవాలి, వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజంలో కలిసి జీవించాలి అని తెలియజేస్తూ కళా జాత బృందం వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక హాండ్స్ ఆఫ్ కంపాషన్ ప్రివెన్షన్ యూనిట్ ఎన్జీఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.ఆనంద్ బెంజిమెన్, ప్రకాశం జిల్లా సిపిఎం పి.కిరణ్, డి.ఎస్.ఆర్.సి వెంకట్, స్టాఫ్ పి.ఏం.కె.విజయ కుమారి, సి.బి.ఓ. ప్రెసిడెంట్ అలియా భాను, ఏ.ఎన్.ఏం విజయకుమరి, షబానా, రేణుకా, కళాజాత బృందం వారు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థాన ప్రతిష్ఠ పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని బోయమడుగుల పంచాయతీ బాలుపల్లి గ్రామంలో తిరుమల తిరుపతి దేవస్థానం, గ్రామస్థుల సహకారంతో నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం ప్రతిష్ఠ పూజల సందర్భంగా శనివారం కనిగిరి మాజీఎమ్మెల్యే బుర్రా మధుసూధన్ యాదవ్, మండల పరిషత్ అధ్యక్షుడు మూడమంచు వెంకటేశ్వర్లు, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవస్థానం ఆవరణలో జలాధివాసంలో ఉన్న వేంకటేశ్వరస్వామి విగ్రహానికి వేద పండితుల మంత్రోచ్ఛరణాల మధ్య అభిషేకం పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం నిర్వాహకులు, సర్పంచ్ బొట్లా చిరంజీవి ఆధ్వర్యంలో వేదపండితులు ప్రముఖులను పులమాలలు పట్టువస్త్రాలతో సత్కరించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బుర్రా, ఎంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు, మూడికొండయ్య యాదవ్, మేకల బాలు, మితికేల గురవయ్య, షేక్ బుజ్జి(సర్పంచ్), పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మొక్కలతోనే సమాజం మనుగడ



దర్శి, మేజర్‌న్యూస్: మొక్కలతోనే సమాజ మనుగడ ఆధారపడి ఉందని దరిశి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య అన్నారు. మున్సిపల్ కార్యాలయం పరిధిలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల మూడో శనివారం బీట్ ది హీట్ కార్యక్రమంలో బాగంగా తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో కమిషనర్ వై.మహేశ్వరరావు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ సమస్త జీవకోటి మొక్కల పైనే ఆధార పడ్డాయన్నారు. చెట్లను నరకడం వల్ల ప్రకృతిలో వైపరీత్యాలు తలెత్తుతున్నాయని, చెట్లను సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని ఎస్ఐ మురళి అన్నారు. తహసిల్దార్ ఎం.శ్రావణ్‌కుమార్, ఎస్సై ఎం.మురళి, మొక్కలు నాటారు.

## సబ్సిడీపై రుణాలు పొందే దివ్యాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

### నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సంస్థ జిల్లా అధ్యక్షులు మదర్‌వలి



పొదిలి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అర్హులైన దివ్యాంగులకు బీసీ ఎస్సీ మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి జీవో ఎంఎస్ నెంబర్ ప్రకారం ఐదు శాతం రిజర్వేషన్ ప్రకటించాలని నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవాసమితి జిల్లా అధ్యక్షులు ముల్లా మాధవలి కోరారు. ఆ మేరకు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఈద విజయలక్ష్మి కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు. అలాగే దరఖాస్తు చేసుకున్న అర్హులైన దివ్యాంగులకు మండలంలోని కొన్ని బ్యాంకులలో రుణాలు పొందాలంటే చాలా కష్టంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన దివ్యాంగులు దరఖాస్తు చేసుకున్న వారిని పరిశీలించి రుణాలు చక్రములో బ్యాంకుల నుంచి ఎదురవుతున్న ఇబ్బందులను పరిక్షరించాలని కోరారు. కార్యక్రమంలో టైలర్ సుభాని, మందుల కృష్ణ, సయ్యద్ ఆరిఫా తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలు ఎంవిఐ, డిపో మేనేజర్‌లు వాహనాల తనిఖీ



పొదిలి, మేజర్‌న్యూస్: ఒంగోలు ఎన్.వి.ఐ భాను ప్రకాష్, స్థానిక డిపో మేనేజర్ శంకర్రావులు శనివారం స్థానిక పొదిలి అద్దంకి రూట్లలో వాహనాలలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా అక్రమంగా తిరుగుతున్నటువంటి ఆటోలు, టాటా మ్యాజిక్లను తనిఖీ చేసి లైసెన్సు లేని డ్రైవర్లపై అపరాధ రుసుం విధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లైసెన్స్ మరియు ఫిట్నెస్ లేని ఆటోలు టాటా మ్యాజిక్ లో ప్రయాణించడం ప్రమాదకరమని పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితమని ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాలని కోరారు.

## వాగు పోరంబోకు భూములపై ఉక్కుపాదం మోపిన రెవెన్యూ అధికారులు



పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలోని కుంచేపల్లి పంచాయతీ దాసరి పల్లి గ్రామంలో వాగు పోరంబోకు భూమిపై రెవిన్యూ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టిసారించారు. ఈ నేపథ్యంలో తాసిల్దార్ ఎంవి కృష్ణారెడ్డి శనివారం దాసర్లపల్లి గ్రామంలోని వాగు పోరంబోకు ఆక్రములను తాసిల్దార్ కృష్ణారెడ్డి తొలగించారు. వాగు పోరంబోగు భూమిని ఆక్రమించడం చట్టరీత్య నేరమని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సై వివేమన, ఆర్ఐ నరసింహారావు, వీఆర్వో మాల్యాద్రి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుపతి కార్పొరేషన్ కమిషనర్‌ను కలసిన అప్పిశెట్టి



గిద్దలూరు, మేజర్ న్యూస్: తిరుపతి కార్పొరేషన్ కమిషనర్, తుడా వైస్ చైర్మన్ మౌర్యని తిరుపతి కార్పొరేషన్ ఆఫీస్‌లో చిత్తూరు ఏంపీ దగ్గుమల్ల ప్రసాద రావు, పీఏ చక్రిలను గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ మర్యాద పూర్వకంగా కలిశారు.

నేటి దినపత్రిక సూర్య www.suryaa.com



# వడదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి

## ప్రకాశం భవనంలో చలివేంద్రం, వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్





ఒంగోలు, మేజర్‌న్యూస్ : వడదెబ్బ బారిన పడకుండా ప్రజలు ఆరోగ్యపరంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. శనివారం కలెక్టరేటులో ఏర్పాటు చేసిన చలివేంద్రం, వైద్య శిబిరాన్ని జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, డి.ఆర్.వో బి. చిన ఓబులేసులతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎండలు పెరుగుతున్నందున వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రభుత్వం కూడా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. అత్యవసరమైతే తప్ప ఎండ వేళల్లో బయటకు రావద్దని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ జంక్షన్లో ద్విచక్ర వాహనాలు ఆగినప్పుడు ప్రజలు ఎండ వేడిమికి గురికాకుండా షేడ్ నెట్స్ ఏర్పాటు చేశామన్నారు. వైద్య శిబిరాలను కూడా ఏర్పాటుచేశామన్నారు. డీహైడ్రేషన్‌కు గురికాకుండా చూసుకోవాలని, గాలి ఆడే దుస్తులు ధరించాలని సూచించారు. కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో డిఆర్ఓ రక్తపోటు, మధుమేహ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, కలెక్టరేట్‌లోని వివిధసెక్షన్ల సూపరింటెంట్లు, ఉద్యోగులు పాల్గొని వైద్యపరీక్షలు చేయించుకున్నారు.

# ఆరుగురికి మహిళా పోలీసులుగా కారుణ్య నియామకాలు

## పత్రాలను అందజేసిన జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో పని చేస్తూ మరణించిన వారి కుటుంబ సభ్యులలో ఆరుగురికి మహిళా పోలీసులుగా శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ ఏఆర్ దామోదర్ నియామక పత్రాలు అందజేశారు. ఏపీఎస్ఆర్టీసీలో విధులు నిర్వహిస్తూ మరణించిన వారి కుటుంబ సభ్యులలో 1. జై పంగులూరు మండలం, జాగర్లమూడివారిపాలెం గ్రామానికి చెందిన బురగా కావ్యకి పెద్ద అంబడిపూడి సచివాలయం, 2. వినుకొండ మండలానికి చెందిన ఉప్పలపాటి అనురాధకి దేకనకొండ సచివాలయం, 3.కొండేపి మండలం, కె.ఉప్పలపాడు గ్రామానికి చెందిన పూసపాటి అమృతకి పెద్ద కందులుగుంట సచివాలయం, 4. సింగరాయకొండ మండలం, ఆవులవారి పాలెం చెందిన నామ పద్మావతికి ఉప్పలదిన్నె సచివాలయం, 5. కొత్తపట్నం మండలానికి చెందిన కరేడు స్రవంతికి తాళ్లూరు 2 సచివాలయం, 6. చీమకుర్తికి చెందిన గుంటూరి రమణకి పల్లమల్లి సచివాలయలలో మహిళా పోలీసులుగా కారుణ్య నియామకాలు కింద ఖాళీ ఆధారంగా పోస్టింగ్లు కేటాయించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ ఏవో రామ్మోహన్‌రావు, డిపిఓ సిబ్బంది యు. రామకృష్ణ పాల్గొన్నారు.





# ఈదుమూడిలో 'స్వచ్ఛ్ఆంధ్ర - స్వర్ణాంధ్ర'

## ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యేలు బిఎన్ విజయ్‌కుమార్, ఏంఏం కొండయ్య



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఈదుముడి గ్రామంలో 'స్వచ్ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర' 2025 కార్యక్రమంలో భాగంగా గ్రామంలో సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్. విజయ్ కుమార్, చీరాల శాసనసభ్యులు ఎం.ఎం. కొండయ్య, మాజీ శాసనసభ్యులు బాచిన చెంచు గరటయ్యలో పాల్గొని రోడ్లను శుభ్రం చేశారు. వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగువాడి ఆత్మ గౌరవాన్ని కాపాడేందుకు స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని నెలకొల్పి తొమ్మిది నెలల కాలంలోనే ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టి రెండు రూపాయలకే కిలో బియ్యం అందజేసి అన్నార్తుల ఆకలి తీర్చిన మహోన్నత వ్యక్తి అని ఈ సందర్భంగా వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.డీ.ఓ నాగలక్ష్మి, పలువురు అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మహిళలకు చంద్రన్న శుభవార్త

## ఆగస్టు 15 నుండి ఉచిత బస్ ప్రయాణం: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలలో ఒకటైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలో నెరవేర్చుకోవడం మహిళలకు వరంగా చెప్పవచ్చు. అదేవిధంగా వచ్చే విద్యా సంవత్సరం నుండి తల్లికి వందనం కార్యక్రమం ద్వారా ఇంట్లో ఉన్న ప్రతి పిల్లవాని చదువుకు ఈ పథకాన్ని వర్తించే విధంగా మన కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేడు కర్నూల్లో జరిగిన సభలో మహిళలకు వరాల జల్లు కురిపించారు. అదేవిధంగా రైతుల అకౌంట్లో కూడా కేంద్రప్రభుత్వం అందించే రూ.6వేలకు రాష్ట్ర ప్రభుత్వం మరో ఎనిమిది వేలు కలిపి రూ.14వేలు చొప్పున జమ చేస్తున్నట్లు కూడా ప్రకటించారు. ఆంధ్ర రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా మార్చేందుకు నిరంతరం చేస్తున్న కృషికి మనమందరం సహకరిద్దాం, వారి స్ఫూర్తితో ముందుకు వెళదాం. మన ప్రాంతాన్ని కూడా అభివృద్ధి ప్రాంతంగా మార్చుకుందామని డాక్టర్ లక్ష్మి తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి స్వామి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని అక్కుచెరుపాలెం గ్రామ టిడిపి నాయకుడు హరీష్ కావ్యశ్రీ వివాహానికి రాష్ట్ర సాంఘిక శాఖమంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా సత్తుకుపాడు గ్రామంలో వెంకట నికిత చౌదరి వివాహానికి హాజరై వధువులను ఆశీర్వదించారు. వీరివెంట మండలటిడిపి కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు, నర్సింగోలు గ్రామ మాజీ సర్పంచ్ పాతూరి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# పువ్వాడి వెంకటేశ్వర్లుకు సన్మానం




పొమూరు, మేజర్‌న్యూస్: టిడిపి పొమూరు మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లును ఇనిమెర్ల టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు నలబోతుల వెంకటేశ్వర్లు సన్మానించారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా శనివారం టిడిపి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా పువ్వాడి వెంకటేశ్వర్లును కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇనిమెర్ల సర్పంచ్ సిద్ధమూర్తి లక్ష్మీనారాయణ రెడ్డి, గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్రలో అందరు భాగస్వామి కావాలి : జడ్పీటిసి




వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెలలో మూడవ శనివారం చేపట్టే స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని మండల కేంద్రమైన వెలిగండ్ల బస్టాండ్ సెంటర్ ఆవరణలో శనివారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రకాశం జిల్లా జడ్పీటిసిల సంఘం అధ్యక్షుడు వెలిగండ్ల జడ్పీటిసి గుంటక తిరుపతిరెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, ప్రకాశం జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వెలిగండ్ల మండల ప్రత్యేక అధికారి అర్జున్‌నాయక్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పరిసరాలు శుభ్రంగా ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. ప్రతి గ్రామపంచాయతీ పరిశుభ్రంగా ఉండే విధంగా ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలన్నారు. అనంతరం స్వర్ణాంధ్ర– స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటాలన్నారు. అనంతరం ప్రజల చేత ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి షాపు యజమాని ప్లాస్టిక్ అమ్మకాలను పూర్తిగా నిర్మూలించాలన్నారు. ప్లాస్టిక్ వలన ప్రాణాంతకమైన క్యాన్సర్ వంటి వ్యాధులు వస్తాయని దశలవారీగా ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించాలన్నారు. అనంతరం మండలస్థాయి అధికారుల ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మంచినీళ్ల ప్యాకెట్లు ప్రజలకు అందించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ ఎన్.వాసు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, వెలిగండ్ల ఎంపీటీసీ చిలకల వెంకటేశ్వరరెడ్డి, రెవిన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది, స్వచ్ఛ భారత్ మండల కోఆర్డినేటర్ అన్నపురెడ్డి కృష్ణారెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నగర పంచాయతీ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలసిన ఆకిబ్



పొదిలి, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ కమిషనర్ కేఎల్ నారాయణరెడ్డిని శనివారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో లాల్ ఫౌండేషన్ చైర్మన్ ఎం ఏ ఆకిబ్ అహమ్మద్, ముల్లా జిలాని, ఖాదర్ బాషా తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# 'థీమ్ బీట్ ద హీట్'లో ప్రత్యేక అధికారి



కొమరోలు, మేజర్‌న్యూస్: థీమ్ బీట్ ద హీట్ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, డిస్టిక్ మేనేజర్ సివిల్ సప్లైస్ జి.వరలక్ష్మి శనివారం నాడు మండల కేంద్రమైన కొమరోలులో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయంలో నిర్వహిస్తున్న సమ్మర్ ఆధార్ క్యాంప్‌ను పరిశీలించి, ఆధార్ పత్రాలను దరఖాస్తుదారులకు అందజేశారు. అనంతరం సచివాలయం వెలుపల మండల పరిషత్ అధ్యక్షురాలు కామూరి అమూల్య, ఎంపీడీవో సయ్యద్ మస్తాన్వలిలతో కలిసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచనలను తెలియజేస్తూ, కార్యాలయం వద్దకు వచ్చే ప్రజల కోసం మరియు బాటసారులు కోసం వేసవి తాపం తీర్చే దానికి చలివేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలియజేశారు. అలాగే గ్రామ పంచాయతీ ఆవరణలో వైద్య సిబ్బంది నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపును పరిశీలించి అక్కడ రోగులకు ఓఆర్ఎస్ పాకెట్లను అందజే యడం జరిగింది. సాస కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను సిబ్బంది అందరితో కలిసి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని తీసుకొని ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి మూడవ శనివారం గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు అన్నిచోట్ల స్పెషల్ డ్రైవ్ కింద కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, ఎక్కడే కానీ చెత్త అనేది లేకుండా శుభ్రపరిచి ప్రతి ఒక్కరికి అవగాహనపరిచి స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు చేసే విధంగా కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆమె తెలియజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో డి.బ్రహ్మయ్య, తాటిచెర్ల ఎంపిటిసి శ్రీనివాసరెడ్డి,పంచాయతీ కార్యదర్శులు జనార్దన్ రెడ్డి, ఖాజావలి, ఆధార్ క్యాంప్ ఇంచార్జ్ ప్రవీణ్, ఎంఆర్‌సి, ఏపీఓ మహాలక్ష్మి, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వెలుగు సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.



## వివాహ వేడుకల్లో ప్రముఖులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: శనివారం మండలకేంద్రమైన సి.ఎస్.పురం పట్టణానికి చెందిన సంగిశెట్టి రమణయ్య కాంతమ్మల కుమారుడు సంగిశెట్టి వెంకటరావు వివాహ వేడుకల్లో కనిగిరి నియోజకవర్గ వైసిపి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్, పలువురు నాయకులు పాల్గొని పెండ్లికుమారుడు రమేష్ ను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దద్దాల నారాయణ, జడ్పిటిసి మేకలశ్రీనివాసులు యాదవ్,మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, వైసీపీ జిల్లా ప్రధానకార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి(సర్పంచ్), ఎంపిటిసి మన్నేపల్లి వెంకటసుబ్బమ్మ పెద్దన్న, మండల వైసిపి అధ్యక్షుడు పాలగుళ్ల మల్లికార్జునరెడ్డి, మేకల బాలు, డి.జయరెడ్డి, తోట అశోక్, మన్నేపల్లి శ్రీను(డాన్), బోయిన లక్ష్మయ్య, టి.రమేష్, సంగిశెట్టి బ్రదర్స్, స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు, పలువురు అభిమానులు పాల్గొన్నారు.

## దొంగను పట్టుకున్న వెదుళ్ళపల్లి ఎస్సై



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: సుమారు సంవత్సరం క్రితం స్టువర్టుపురం గ్రామం పెద్ద గ్యాంగ్ కి చెందిన దేవర కిరణ్మయి తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో చోరీ జరిగి తన యొక్క నాంతాడు దొంగిలించ బడినదని ఇచ్చిన ఫిర్యాదుకుగాను వెదుళ్ళపల్లి ఎస్సై భాగ్యరాజు దర్యాప్తు చేస్తూ స్టువర్టుపురం గ్రామానికి చెందిన ఐదుగురు వ్యక్తులు కలిసి మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో పెద్ద గ్యాంగ్ కి చెందిన దేవర ప్రవీణ్ ఇంట్లోకి ప్రవేశించి నాన్తాడు దొంగిలించి ప్రస్తుతం అందులో ఇద్దరు నాటు సారాయి కేసులో జైలులో ఉండగా వారికి బెయిల్ వేయడానికి ఖర్చుల నిమిత్తం వారు దొంగిలించిన నాన్తాడుని తాకట్టు పెట్టడానికి వెళ్లే క్రమంలో అందులోని మూడవ ముద్దాయి అయిన స్టువర్టుపురం గ్రామం పెద్ద గ్యాంగ్ కి చెందిన మాదిగాని రామచంద్ర కుమార్ అలియాస్ ప్రేమ్ చంద్ అలియాస్ పెద్ద పప్పుని వెదుళ్ళపల్లి ఎస్సై గత రాత్రి అరెస్టు చేసి నాన్తాడుని రికవరీ చేశారు ఈరోజు ముద్దాయిని కోర్టులో హాజరు పరిచారు. ఇందులో మిగిలిన నలుగురు ముద్దాయిలు పరారీలో ఉన్నారు అని తెలియజేశారు.

## పాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే అక్రమ అరెస్టులు



మార్కాపురం, మేజర్‌న్యూస్: సీఎం చంద్రబాబుకి పాలన చేత కాక, హామీలు అమల్లో తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ందుకు రాజకీయ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని వైయస్ ఆర్‌సీపీ నెల్లూరు పార్లమెంట్ పరిశీలకులు ఏపీఐఐసి మాజీ చైర్మన్ మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకట రెడ్డి మండిపడ్డారు. రాష్ట్రంలో నియంత పాలన సాగుతోందని ధ్వజమెత్తారు. రెడ్ బుక్ రాజ్యాంగం అమలులో భాగంగా గత ప్రభుత్వంలో పనిచేసిన ఐఏఎస్ అధికారులు ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డిల అక్రమ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. హామీల అమలు విషయంలో అన్ని వర్గాల ప్రజల నుంచి ప్రభుత్వంపై వచ్చిన వ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకు, ప్రజల దృష్టి మళ్లించేందుకే ఇలాంటి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మా నాయకులు వైయస్ జగన్‌ను ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా అవినీతికి ఆస్కారం లేకపోయినా మద్యం స్కామ్ జరిగినట్టు తప్పుడు వాంగ్మూలాలు సృష్టించి ఆయనకు సన్నిహి తంగా ఉన్న వారిని అరెస్టు చేస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వ వేధింపులతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఎవరూ ముందుకు రావడం లేదని, అరాచక పాలనతో ఎంతోకాలం ప్రజాచైతన్యాన్ని అడ్డుకోలేరని అన్నారు. రాబోయే రోజుల్లో వైయస్సార్సీపీ నేతృత్వంలో ప్రజా ఉద్యమాలతో కూటమి ప్రభుత్వానికి ఖచ్చితంగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

## ఉపాధి పనుల్లో అలసత్వం వద్దు: ప్రత్యేక అధికారిణి వరలక్ష్మి




కొమరోలు, మేజర్ న్యూస్: ఉపాధి పనుల్లో అలసత్వం లేకుండా మంజూరైన పనులను ఎప్పటికప్పుడు చేపిస్తూ ఉపాధి కూలీలకు పనికి తగిన వేతనం అందేలా జాగ్రత్తగా పని చేయాలని ఉపాధి సిబ్బందికి శనివారం నాడు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మండల ప్రత్యేక అధికారి, డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై మేనేజర్ జి.వరలక్ష్మి తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి దానికి ఎంపీడీవో సయ్యద్ మస్తాన్వలి అధ్యక్షత వహించారు. అనంతరం స్థానిక ఏపీవో మహాలక్ష్మి మండలంలో జరుగుతున్న ఉపాధి పనులను ప్రత్యేకంగా ఇటీవల మంజూరై ఏర్పాటు చేసిన గోకులం షెడ్లను పశువుల తోట్లను అలాగే ఇతర పనులను గురించి అధికారుల దృష్టికి తీసుకు వస్తూ సిబ్బందిని సమీక్షించడం జరిగింది. అనంతరం అధికారులు మాట్లాడుతూ క్షేత్ర సహాయకులు బాధ్యతగా పనిచేస్తూ, ఉపాధి కూలీలకు ఎంత మేర పని చేస్తే సరిపడే కూలి వస్తుందో అవగాహన పరిచి, వేసవిలో ప్రభుత్వం ప్రత్యేకంగా ఇచ్చిన వేతనంతో పాటు ఉపాధి కూలీలకు ఎటువంటి అన్యాయం జరగకుండా చూసేలా వ్యవహరించాలని తెలియజేశారు. అలాగే ప్రభుత్వం ప్రత్యేకంగా మంజూరు చేసిన పనులను గుత్తేదారుల ద్వారా వెంటనే పనులు జరిగేలా చూసి, వినియోగం లోకి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ఆవరణలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర




పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి పిలుపులో భాగంగా ప్రతి మూడో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ దివాస్ గా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు మండలంలోని చందోలు పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఆవరణలో ఉన్న చెత్తాచెదారం పిచ్చి మొక్కలు తొలగించారు. చెత్తను తొలగించిన అనంతరం చీపుర్లతో శుభ్రం చేశారు చందోలు ఎస్సై ఎంవి శివకుమార్, సిబ్బంది. ఈ సందర్భంగా ఎస్సై ఎంవి శివకుమార్ మాట్లాడుతూ మనం పని చేసే ప్రదేశాన్ని శుభ్రంగా ఉంచితే ఆరోగ్యకరమైన వాతావరణము ఏర్పడుతుంది. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి ఇలా చేయడం ద్వారా మనం ఇతరులకు ఆదర్శంగా నిలవచ్చు అని తెలియజేశారు.





## రాతిముఖ మండపానికి విరాళాలు

అద్దంకి మేజర్ న్యూస్. రాతి ముఖమండపానికి భారీగా విరాళాలు. శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి రాతిముఖమండపం నిర్మాణానికి దాతలు విరాళాలు విరివిగా అందించారు. వ్యాపారవేత్త కామేపల్లి లక్ష్మీ ప్రసాద్ రూ.2,01,116ల విరాళం అందించారు. కొరిశపాడు మండలం





రావినూతలకు చెందిన పుట్టా భాస్కరరావు సతీమణి లక్ష్మి మారుతీ భవన్ రూమ్ కు అవసరమైన పరికరాల కొనుగోలుకు రూ.1.25 లక్షలు విరాళం అందించారు. అద్దంకి మండలం నాగులపాడు. గ్రామానికి చెందిన అడుసుమల్లి వెంకటేశ్వర్లు రూ. 1,00,359లు విరాళం రాతి ముఖమండపం నిర్మాణానికి అందించారు. అద్దంకి పట్టణానికి చెందిన వ్యాపారి చిన్ని అంజిబాబు-శ్రీదేవి, కుటుంబసభ్యులంతా కలిసి రూ.1,01,116లు విరాళం రాతి ముఖమండపం నిర్మాణానికి అందించారు. మండలం లోని తిమ్మాయపాలెం గ్రామానికి చెందిన శశ్విత గ్రాఫిక్స్ అధినేత అల్లంనేని పూర్ణచంద్రరావు- పద్మజ, కుమార్తెతో కలిసి రాతి ముఖమండపానికి రూ.1,05,116ల విరాళం అందించారు. వారి వెంట అర్చకులు కోట గిరిధర్ కిషోర్, నేతలు సందిరెడ్డి రమేష్, శ్రీనివాసరావు, చుండూరి మురళీ సుధాకర్, తదితరులు ఉన్నారు. అద్దంకి వాస్తవ్యులు వేముల వల్లేశ్వరావు ధర్మపత్ని శ్రీదేవి స్వామివారి రాతి ముఖమండపం నిర్మాణ మునకు రూ 1,01,116/- విరాళంగా అందజేశారు. ఆలయ సహాయ కమిషనర్ తిమ్మా నాయుడు స్వామివారి ప్రసాదాన్ని, శేష వస్త్రాన్ని దాతలకు అందించారు.





సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# ఉత్సాహంగా కిట్స్‌లో 'నీరు-మీరు' కార్యక్రమం



మార్కాపురం, మేజర్‌న్యూస్: కృష్ణా చైతన్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ మార్కాపురంలో 'నీరు-మీరు' పేరుతో నీటి సంరక్షణపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం ఉదయం కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు.ప్రిన్సిపాల్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ 'ప్రతి ఒక్కరికీ నీటి విలువ అర్థమయ్యేలా చేయడం అవసరం. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో బాధ్యతా భావం పెరుగుతుంది. నీటి వనరులను రక్షించడం మనందరి కర్తవ్యం' అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు, విభాగాల అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.వాళ్లు కలసి నీటి కోసమే అనేక కార్యాచరణలు చేపట్టారు. ఇప్పటికే ఉన్న వర్షం నీటి సంగ్రహణ కట్టడాలను శుభ్రం చేయడం అవసరమైన చోట కొత్త నీటి సంగ్రహణ సౌకర్యాలను ఏర్పాటు చేయడం నీటి వృథా తగకుండా చూసుకోవడంపై అవగాహన కార్యక్రమాలు ప్రతి ఒక్కరిలో నీటి పరిరక్షణ పట్ల అవగాహన కలిగించడం నీటి వాడకాన్ని గమనించేందుకు స్కోరు కార్డులు తయారుచేయడం కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్, అధ్యాపకులు విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం అంతటా ఉత్సాహంగా సాగింది. చివర్లో పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఫార్మర్ ఐడి ఉంటేనే అన్నదాత సుఖీభవ



దొనకొండ, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం జూన్ నెలలో ప్రతిష్టాత్మకంగా అమలు చేయబోతున్నఅన్నదాత సుఖీభవ పథకంకి తప్పనిసరిగా ఫార్మర్ ఐడి ఖచ్చితంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి లక్ష్మి నారాయణ తెలిపారు. మండలంలోని రుద్రసముద్రం రైతు సేవా కేంద్రంలో శనివారం రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అందించే సంక్షేమ పథకాలకు పార్మర్ ఐడి అవసరం అవుతుందని మండలంలో ఫార్మర్ ఐడి చేయించు కొని రైతులు సంబంధిత పత్రాలతో మీ గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి ఫార్మర్ ఐడి చేయించుకోవాలనీ కోరారు. ప్రస్తుతం అన్నదాత సుఖీభవ పథకం కోసం గ్రామ స్థాయిలో డేటా వాలిడేషన్ జరుగుతోందని, రైతు సోదరులు ముందుగా మీ పొలాన్ని వెబలాండ్‌లో ఆధార్‌తో లింక్ చేయించాకోవాలని సచివాలయ కుటుంబ సర్వేలో ఆధార్ మాపింగ్ చేయించుకోవాలని తెలిపారు. రైతులకు 50శాతం రాయితీపై జనుము, జీలుగ అందజేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు నాసర్ వలి, రైతులు పాల్గొన్నారు.

## పి.నాయుడుపాలెంలో "స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర"



చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి మండలంలోన పి నాయుడుపాలెం గ్రామ పంచాయతీలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్ర 3వ శనివారం కార్యక్ర మంలో భాగంగా ఈనాటి థీమ్‌బీట్ దహీట్ దీనిలో భాగంగా పి నాయుడుపాలెం గ్రామ పంచాయతీ నందు గ్రామ మాజీ సర్పంచ్ కూరాకుల కరుణాకర్ రెడ్డి తన సొంత నిధులతో చలివేంద్రం ఏర్పాటు చేశారు. అంతేకాకుండా గ్రామంలో వేసవికాలం దృష్ట్యా గ్రామ ప్రజలకు 200 మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.. తదుపరి మండల డిప్యూటీ ఎంపీడీవో పి . అజిత గారు, గ్రామ సర్పంచ్ బొంత కరుణప్రియ గారు, గ్రామ సచివాలయం ఆవరణంలో మొక్కలు నాటి వేసవికాలంలో ప్రజలు ఎండ తీవ్రతను ఏ విధంగా ఎదుర్కోవాలి అని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి పి శంకర,గ్రామ మాజీ వైస్ ప్రెసిడెంట్ ఈస్తర్ల ఏడుకొండలు, గ్రామ నాయకులు అలుగుండ్ల శ్రీనివాసరెడ్డి, మోరబోయిన నరసింహారావు, కూరాకుల సుబ్బారెడ్డి, కోరుకుంట్ల శ్రీనివాసరెడ్డి, గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 22న వీరాయపాలెం ఆంజనేయస్వామి తిరునాళ్ల

దర్శి మేజర్‌న్యూస్:మండలంలోని వీరాయిపాలెంలో గల శ్రీ ప్రసన్నాంజనేయస్వామి తిరుణాల మహెూత్సవం ఈ నెల 22న జరగనుంది అందులో భాగంగా గ్రామస్తులు దేవాలయ అలంకరణ పనులలో నిమగ్నమయ్యారు తిరుణాల సందర్భంగా టిడిపి ఆధ్వర్యంలో ఒక విద్యుత్ ప్రభను ఏర్పాటు చేస్తున్నట్లు తెలుగు తమ్ముళ్లు తెలిపారు అందులో భాగంగా గత వారం రోజుల నుండి ప్రభనిర్మాణ పనుల్లో కార్యకర్తలు మునిగిపోయారు వందమంది కార్యకర్తలు ప్రతిరోజు ప్రభ నిర్మాణ పనులలో పాల్గొంటున్నారు.

## కూలీల అడ్డ వద్ద ఉచిత మెడికల్ క్యాంపు

### ప్రారంభించిన మేయర్ సుజాత, కమిషనర్ వెంకటేశ్వరరావు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వర్ణాంధ్ర- స్వచంద్ర' కార్యక్రమంలో భాగంగా ఒంగోలు నగరంలో చెప్పట్టిన పలు కార్యక్రమాల్లో ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ వెంకటేశ్వరరావు, మేయర్ గంగాడా సుజాతలు పాల్గొన్నారు. ఈ నెల 'బీట్ ది హీట్' థీమ్‌లో భాగంగా మన ఒంగోలు నగరంలోని కర్నూల్ రోడ్‌లో గల కూలీల అడ్డా దగ్గర వారి కోసం నగరపాలక సంస్థ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపుని నగర మేయర్ గంగాడ సుజాతతో కలిసి కమిషనర్ వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఇక్కడికి రోజు సుమారు 500 నుంచి 600 మంది పలు ప్రాంతాల నుంచి కూలీలు రోజు వారి పనుల కోసం ఇక్కడకు వస్తారు అని, వారి కోసం ఇక్కడ మెడికల్ క్యాంపును ఏర్పాటు చేసి వారికి తెలిపారు. ఈ క్యాంపులో షుగర్, బీపీ వంటి పరీక్షలు చేసి అవసనమైన మందులు ఉచితంగా అందజేసినట్లు తెలిపారు. అనంతరం కలెక్టరేట్ వద్ద కూడలి వద్ద గల ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర ఏర్పాటు చేసిన వాహనదారుల కోసం ఏర్పాటు చేసిన షేడ్‌ని మేయర్ ప్రారంభించారు. అలానే ఒంగోలు నగరపాలక ఆవరణలో ఏర్పాటు చేసిన ఇంకుడు గుంటలను పరిశీలించారు. ఒంగోలు గ్రంధాలయంలో జరుగుతున్న వేసవి శిక్షణ క్యాంపులో ఉన్న విద్యార్థులకు బీట్ ది హీట్ థీమ్ మీద డ్రాయింగ్ కంపెటేషన్స్ నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు నగరపాలక సంస్థ కమీషనర్ వెంకటేశ్వరరావు, మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ వైష్ణవి, అసిస్టెంట్ కమీషనర్ కొండయ్య, సానిటరీ సూపెర్వైజర్ పిచ్చయ్య, బాల్టి, సానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగులకు రోటరీ క్లబ్ వీల్‌చైర్స్ అందజేత



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల సేవా కార్యక్రమాలలో రోటరీ క్లబ్ అన్నివేళలా ముందుంటుందని రోటరీ క్లబ్ ప్రతినిధులు అన్నారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా శనివారం స్థానిక రోటరీ కమ్యూనిటీ హాలులో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ ఆఫ్ పిడుగురాళ్ళ లైమ్ సిటీ, రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ సంయుక్త సహకారంతో 15 సంవత్సరముల లోపు దివ్యాంగ విద్యార్థులకు వీల్ చైర్స్ అందజేశారు. ఈ సందర్భంగా నడుము కింద భాగము నుండి నరాల బలహీనత వుండి కూర్చొనలేని,నిలబడలేని, దివ్యాంగులకు 4 వీల్ చైర్స్‌ను దివ్యాంగుల తల్లి దండ్రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చందలూరి బాల వెంకటేశ్వరరావు, నక్కల సురేష్ బాబు, పోలుదాసు రామకృష్ణ, మామిడాల శ్రీనివాసరావు, వలివేటి మురళీకృష్ణ, జి.వై.ప్రసాద్, బి.హేమంత్ కుమార్, జాగర్లమూడి సురేష్, డా.బాబూరావు, టి.ఎల్.ప్రతాప్, హేమంత్ కుమార్,దివ్యాంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా మాల సంఘాలు కలేకూరి ప్రసాద్ వర్ధంతి



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని మాల జేఏసీ ఆఫీసు నందు స్వర్గీయ కలేకూరి ప్రసాద్ వర్ధంతి కార్యక్రమం మాలసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ధర్మ పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదలవాడ బాల గురవయ్య, అఖిలభారత మాల సంఘాల జేఏసీ కన్వీనర్ యర్రజాల బాల నారాయణ, కలేకూరి ప్రసాద్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే వాగ్గేయకారుడిగా కళాకారుడుగా విప్లవకారుడుగా మరెన్నో మన్నులను పొందిన కలేకూరి ప్రసాదు చనిపోయిన జనం గుండెల్లో నిలిచి ఉన్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా జేఏసీ ఉపాధ్యక్షులు కలవకూరి శాంతరాజు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్, ప్రకాశం జిల్లా లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త దమ్ము కేశవులు, ప్రకాశం జిల్లా ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకులు స్వర్ణ యానాది, ఉమ్మడి ప్రకాశం జిల్లా జేఏసీ ప్రధాన కార్యదర్శి కొటికల బాలబాదుర్ల, కనిగిరి జేఏసీ నాయకులు కోటపాటి రమణ, రిటైర్డ్ లైన్ ఇన్స్పెక్టర్ మురారి వెంకటేశ్వర్లు, పాపాబత్తిని రాములు, ఆత్మకూరి బాలయ్య, జొన్నలగడ్డ ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలను స్వచ్ఛ ఆంధ్రగా తీర్చిదిద్దుదాం: సునీత



ముండ్లమూరు మేజర్‌న్యూస్. గ్రామపంచాయతీలను స్వచ్ఛ ఆంధ్ర గా తీర్చిదిందేందుకు సర్పంచులు కార్యదర్శులు ముందుకు రావాలని ఎంపీడీవో పి. సునీత సూచించారు. స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండలంలోని శంకరాపురం పెద్ద ఉల్లగల్లు గ్రామాలలో ర్యాలీలు నిర్వహించి, గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సునీత మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీలో పరిసరాలను వీధులను పరిశుభ్రంగా ఉంచి, ఎక్కడి చెత్త అక్కడ ఉంచకుండా చెత్త సంపద కేంద్రాలకు తరలించి వాటి ద్వారా వర్మి కంపోస్ట్ తయారు చేయాలని సర్పంచులు కార్యదర్శులకు సూచించారు. గ్రామ పంచాయతీలను స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్రగా తీర్చిదిద్దేందుకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్రగా తీర్చిదిద్దేందుకు మేము భాగస్వాములు అవుతామని ప్రమాణస్వీకారం చేశారు. పెద్ద ఉల్లగల్లులో స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర పై ర్యాలీ నిర్వహించి చెత్త సంపద తయారీ కేంద్రం వద్ద మొక్కలు నాటి ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో శంకరాపురం సర్పంచ్ కూరపాటి మహేశ్వరి, పెద్ద ఉల్లగల్లు సర్పంచ్ జనమాల నాగేంద్రం, మాజీ సర్పంచ్ జిల్లెల్లమోడీ చౌదరి, డిప్యూటీ ఎంపీడీవో ఆర్. జనార్ధన్, పిఆర్ఏఈ కె.వెంకటేశ్వర్లు, కార్యదర్శులు జె. రాజరాజేశ్వరి, రసూల్, సచివాలయం, ఆర్ ఎస్ కె సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం

పామూరు, మేజర్‌న్యూస్: పట్టణ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పట్టణంలోని కందుకూరు రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన మంచినీటి చలివేంద్రంను టిడిపి పామూరు మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యల్ బ్రహ్మయ్య, ఇఓపిఆర్డి జి.అరవింద రెడ్డి, అంగన్వాడీ సూపర్ వైజర్ గోళ్ళ పద్మజ, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు షేక్ గౌస్ బాషా, యిర్రి కోటిరెడ్డి, పందిటి హరీష్, కొండిశెట్టి రమణయ్య, దర్శి ఏడుకొండలు, ఉప్పలపాటి హరిబాబు, నర్సింగ్ సాంబశివరావు, నాయబ్ రసూల్, షేక్ రసూల్(కావేరి), సోమిశెట్టి శ్రీను, పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ జి.రత్నకుమార్, యస్.కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

